## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.17-09-2010 శుక్రవారం** ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 09-09-2010. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/450- ది.04-08-2010 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/451- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/452- నగరములో పలు ప్రాంతాలలో మోడరన్ టాయిలెట్స్ నిర్మాణానికి బి.ఓ.టి. బేసిస్‌పై టెండర్లు పిలువటమైనది. వచ్చిన టెండర్లలో స్వస్తిక్ శానిటేషన్ వెల్ఫేర్ సొసైటీ వారికి రామ్‌గోపాల్ సత్రం వీధిలో ప్రదేశమును కేటాయించుతూ 8 సంవత్సరములపాటు నిర్వహణ చేసుకొనుటకు ది.31-10-2009న నెం.176 గల కౌన్సిల్ నందు తీర్మానించబడినది.

సదరు స్వస్తిక్ శానిటేషన్ వెల్ఫేర్ సొసైటీ వారు తాము ఎరుకుల కులానికి చెందిన పందుల పెంపకముదారునని, పందుల పెంపకము నిషేధించినందు వలన జీవనాధారము కోల్పోయామని, పై ప్రదేశమునకు దగ్గరలో సులభా టాయిలెట్స్ వున్నందున వేరొక ప్రదేశమును యిప్పించవలసినదిగా కోరినందుననూ మరియు ఆ ప్రదేశమునకు దగ్గరలో సులభా టాయిలెట్సు వున్నవనియూ, కావున ఇతనికి ప్రస్తుతం హోల్‌సేల్ పూల మార్కెట్టు ప్రాంతములో వున్న మరుగుదొడ్లు చాలా పాతవి అయిపోయినందువలన వాటి స్థానములో నూతనముగా మోడరన్ టాయిలెట్సును బి.ఓ.టి. పద్ధతిపై నిర్మించుకొని 8 సంవత్సరముల కాలముపాటు నిర్వహించుకొనుటకు అనుమతించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.F1-132261 / 2009)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.335, తేది: 04-08-2010 నందు వాయిదా వేయడమైనది)

4/453- శ్రీ కలపాల అంబేద్కర్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మరియు 3వ డివిజన్ కార్పోరేటర్ గారు 3వ డివిజన్‌లో గల అమ్మ కళ్యాణ మంటపము దగ్గర నుండి రమేష్ బాబు హాస్పటల్ వరకు గల రోడ్డునకు కీ.శే. శ్రీ దేవినేని గాంధీ వీధిగా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు నెం.9/37 ది.10.11.09 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

3వ డివిజన్‌లో గల అమ్మ కళ్యాణ మంటపము దగ్గర నుండి రమేష్ హాస్పిటల్ వరకు గల రోడ్డును I.T.I. రోడ్డుగా పిలువబడుచున్నది. నగరపాలక సంస్థ వారిచే ఆ విధంగా బోర్డులు ఏర్పాటు చేయబడినవి. విజయవాడ బేస్ మ్యాప్ ప్రకారం సదరు రోడ్డు పేరు I.T.I. రోడ్డు మరియు ఆచార్య రంగా రోడ్డుగా వున్నది.

పై రిమార్కుల ప్రకారం దీనిపై ఒక నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి7-104370/10)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.376, తేది: 04-08-2010 నందు వాయిదా వేయడమైనది)

5/454- ప్రస్తుతము 2010వ సంవత్సరములో జూలై నెల నుండి విస్తృతముగా వర్షములు కురియుట వలన దోమల వృద్ధి మరియు విష జ్వరములు ప్రబలిన దృష్ట్యా, ప్రజారోగ్య శాఖ, పారిశుధ్ధ్యము, మలేరియా మరియు పట్టణ ఆరోగ్య కేంద్రములు, జిల్లా మలేరియా శాఖ వారి భాగస్వామ్యముతో ప్రజల ఆరోగ్య సంరక్షణ కొరకు కొన్ని ప్రత్యేక చర్యలు చేపట్టబడినవి.

ఆంజనేయవాగు, ఉప్పరవాగు, కొత్తపేట కొండ ప్రాంతము, సామారంగం చౌక్, న్యూ రాజరాజేశ్వరీపేట, అజిత్‌సింగ్ నగర్, శాంతినగర్, పాయకాపురం మొదలగు ప్రాంతములలో దోమలు ప్రబలి మలేరియా మరియు విష జ్వరములు ఎక్కువగా నమోదు కాబడినవి. పైన వివరించిన అనారోగ్యములకు కారణములు వలస కార్మికులు, గొల్లపూడి, ప్రసాదంపాడు, యనమలకుదురు పంచాయితీలకు సంబంధించినటువంటి వరి ధాన్య పొలములలో నీరు నిలువ వుండుట వలన, రైల్వే శాఖకు సంబంధించిన ఖాళీ స్థలములలో నీరు నిల్వ వుండుట వలన, ఫాగింగ్ మిషన్‌లు పెద్దవి లేనందున మరియు కృష్ణా రివర్ బెడ్ నందు ముఖ్యముగా రామలింగేశ్వర నగర్ దగ్గర నీరు నిలువ వుండుట వలన, దోమలు పెరిగి విష జ్వరములు ప్రబలినట్టు తెలియవచ్చినది. వీటిని నివారించుటకు కమీషనరు గారు ప్రజారోగ్య శాఖకు తగు ఆదేశములు ఇచ్చుచూ మరియు కావలసిన పరికరములు అనగా ఫాగింగ్ మిషనులు, ఆయిల్ బాల్స్, పవర్ స్ప్రేయర్స్ కొనుగోలు చేయుటకు అనుమతించుచూ ది: 18-8-2010వ తేదీన కలెక్టరు వారి ఆధ్వర్యములో ఉన్నత స్థాయి సమావేశము జరిపించి రేల్వే, ఇరిగేషన్, ఆర్.టి.సి. మరియు పంచాయితీ శాఖల వారిని, వారి ఆధ్వర్యములో ఉన్న ఖాళీ స్థలములలో దోమలు ఉత్పత్తి కాకుండా తగు చర్యలు చేపట్టమని ఆదేశములు ఇప్పించిరి.

ది.20-8-2010 నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు స్వయముగా జరిపిన వీడియో కాన్ఫరెన్స్ నందు పాల్గొని హెల్త్ అసిస్టెంట్స్, శానిటరీ యిన్‌స్పెక్టర్‌లలో కొన్ని, బయాలజిస్టు మరియు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఖాళీగా ఉన్నందున, వాటిని భర్తీ చేయుటకు తగు ఆదేశములు యివ్వమని కోరిరి. నగరములో జ్వరముల తీవ్రత తగ్గుటకు విస్తృతముగా మెడికల్ క్యాంపులు పెట్టుటకు 30 మంది ఆశా వర్కర్లకు యిన్‌సెంటివ్ యిచ్చుచు మరియు 10 మంది ఎ.ఎన్.యం.లను సమస్యాత్మకమైన స్లమ్ ఏరియాలలో తాత్కాలికముగా నియమించుట, దోమలను అదుపు చేయుటకు 2 ఫాగింగ్ మెషిన్‌లను కొనుగోలు చేయుట, నీరు నిల్వవున్న ఓపెన్ ఏరియాలలో విస్తృతముగా ఆయిల్ బాల్స్ ఉంచుటకు చేప పిల్లలను వదులుటకు 55 మంది వర్కర్లను తాత్కాలికముగా నియమించుట మరియు క్రిమి సంహారక మందులైన అబేటు, పైరత్రము కొనుగోలు చేయుటకు సుమారు 26 లక్షలు ఖర్చు చేయుట జరిగినది. క్షేత్ర స్థాయిలో ప్రతి యింటిని జ్వరములు మరియు మలేరియా మొదలగు రుగ్మతల నుంచి అడిగి, తగు చర్య తీసుకొనుటకు జిల్లా మలేరియా వైద్య శాఖ తరపున సరిపడునంత మంది సిబ్బంది లేకపోవుట వలన, సుమారు 20 మందిని డి.ఎం. & హెచ్.ఓ., తరపున మరియు నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ తరపున ఎ.ఎన్.యం.లను ఆశా వర్కర్లతో పటిష్టమైన క్షేత్ర స్థాయి పనిలో నియమించి, జ్వర పీడితులను ముందుగానే కనుగొని తగు వైద్యముచేసి అవసరమైన వారిని రాజీవ్ నగర్ హాస్పిటల్‌నకు మరియు షేక్ రాజా హాస్పిటల్‌నకు తరలించి వైద్యము చేయుటకు చర్యలు చేపట్టడమైనది. ఆగష్టు 20వ తేదీన దోమల నిర్మూలన దినమునాడు గౌరవ మేయరు గారు ర్యాలీని ప్రారంభించి మరియు రౌండు ది క్లాక్ హెల్ప్ లైన్ (0866-2573342) ఎనౌన్స్ చేయుట జరిగినది.

దీ.26-8-2010 నాడు గౌరవ మేయరు గారు మరియు కమీషనర్ గారు ప్రజారోగ్య సిబ్బందితో సమావేశము జరిపి ప్రజలకు విస్తృతముగా జ్వరములు రాకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలు మరియు జ్వర పీడితులు నాటు వైద్యుల బారినపడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కర పత్రములు పంచి అవగాహన కల్పించమనిరి. మరియు ఫాగింగ్ యంత్రముల సహాయముతో నగరమంతయూ విస్తృతముగా త్రిప్పి దోమలను నిర్మూలించమని సూచించిరి. పై సుచనలను అనుసరించి 28-8-2010 నుండి షేక్‌రాజా హాస్పిటల్ మరియు రాజీవ్ నగర్ హాస్పిటల్ 24 గంటలు పనిచేయుటకు మరియు జ్వర పీడితులనందరిని మన నగరపాలక సంస్థ హాస్పిటల్‌నందునే వైద్యము చేయుచూ అత్యవసర చికిత్సకు కార్పోరేట్ హాస్పిటల్‌నకు పంపుచూ వైద్యములో రాయితీ కల్పించి ఖర్చులను కొంత వరకు నగరపాలక సంస్థ భరించుటకు నిర్ణయము తీసుకొనబడినది. మలేరియా మరియు డెంగ్యూ వ్యాధుల నిజ నిర్ధారణ కొరకు 2 ఎలిజారీడర్స్ (రక్త పరీక్ష నిర్ధారణ) పరికరములను కొనుగోలు చేయుట జరిగినది మరియు రాబోవు కాలమునందు యిట్టి పరిస్థితులు పునరావృతము కాకుండా వుండుటకు జిల్లా వైద్య ఆరోగ్య యంత్రాంగము నుండి పనిచేయవలసిన క్షేత్ర స్థాయి సిబ్బందిని మరియు నగరపాలక సంస్థలో పనిచేయు బయాలజిస్టును తక్షణమే భర్తీ చేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుటకు మరియు 2 అంబులెన్సులు కొనుగోలు చేయుటకు మరియు షుమారు జ్వర పీడితులు 50 వేల కుటుంబముల వరకు ఉండవచ్చునను అంచనా ప్రకారము 50 వేల దోమ తెరలు కొనుగోలు చేసి ఉచితముగా పేద వారికి పంపిణీ చేయుటకు నిర్ణయం తీసుకొనవలసినదిగాను కౌన్సిల్ వారిని కోరుచూ వ్రాసిన ఆఫీసు నోటు ఆమోదము కొరకు ఉంచడమైనది. ఇందు నిమిత్తమై షుమారు 1.65 కోట్ల రూపాయలు అనుమతి కోరడమైనది.
(ఆర్.సి.ఎఫ్.1-139283/2010)

6/455- గోవిందరాజులు ధర్మ ఈనాం ట్రస్ట్ మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూలు నందు గల 2వ ఫ్లోర్ నందు ఒక తరగతి గదిని నిర్మించుటకు మరియు తరగతి గదికి ఈ తరగతి గదిని "కీ.శే.బొడ్డు వీరమ్మ, అప్పారావు గార్ల జ్ఞాపకార్థం వారి మనుమరాలు, మనవడు పి.కనకలక్ష్మి, కనకారావు గార్లు మరియు యన్.యస్.యమ్. వాకర్స్ అసోసియేషన్ వారి లక్ష రూపాయలు విరాళముతో విజయవాడ నగరపాలక సంస్థచే నిర్మించబడినది" అని పేరు పెట్టుటకుగాను 30% కంట్రిబ్యూషన్ చెల్లించుటకు సిద్దముగా ఉన్నామని యన్.యస్.యమ్. వాకర్స్ అసోసియేషన్, పటమట, విజయవాడ వారు తెలియపరచినారు. సదరు తరగతి గదిని నిర్మించుటకుగాను అంచనాలు రూ.3,53,000/-లుగా తయారు చేయడమైనది. సదరు అంచనాలను అనుసరించి 30% కంట్రిబ్యూషన్ రూ.1,05,900/-లు చెల్లించవలసినదిగా కోరిన మీదట యన్.యస్.యమ్. వాకర్స్ అసోసియేషన్ వారు కంట్రిబ్యూషన్‌గా లక్ష రూపాయలు చెల్లించినారు.

కావున పైన పేర్కొనబడిన హైస్కూలు నందు గల 2వ ఫ్లోరు నందు ఒక తరగతి గదిని నిర్మించుటకు మరియు యన్.యస్.యమ్. వాకర్స్ అసోసియేషన్ వారు లక్ష రూపాయలు విరాళముగా చెల్లించి పైన పేర్కొనబడిన పేరును సూచించినందున, సదరు తరగతి గదికి పైన పేర్కొనబడిన నామకరణము చేయు విషయములో కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E.E3-132357 / 2010)

7/456- నగరములో గల ప్రాంతాలలో మోడరన్ టాయిలెట్సు నిర్మాణానికి బి.ఓ.టి. బేసిస్‌పై టెండర్లు పిలువటమైనది. మట్టా లాజరస్ స్కూల్, చిట్టినగర్ ప్రదేశములో ప్రస్తుతము వున్న యూరినల్స్ స్థానములో మోడరన్ టాయిలెట్సు నిర్మాణానికి వచ్చిన టెండర్లలో టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ వారి టెండరును ది.31-10-2009న నెం.176 గల కౌన్సిల్ నందు తీర్మానించబడినది. కానీ అక్కడ స్థలము చాలా తక్కువగా వున్నందువలన మోడరన్ టాయిలెట్స్ నిర్మించుటకు టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ వారు నిరాకరించినందున మరియు శ్రీ సాయి శానిటేషన్ సోషియల్ సర్వీసు ఆర్గనైజేషన్ వారు ఆ ప్రాంతములో టాయిలెట్స్ నిర్మించుటకు అంగీకారము తెల్పినారనియు,

సదరు మట్టా లాజరస్ స్కూల్, చిట్టినగర్ ప్రాంతము చాలా రద్దీ అయిన ప్రాంతము అయినందు వలన అచ్చట మోడరన్ టాయిలెట్స్ నిర్మాణం చాలా అవసరమైనందు వలన ఆ ప్రాంతములో ప్రస్తుతము ఉన్న యూరినల్స్ స్థానములో నూతనముగా మోడరన్ టాయిలెట్సును బి.ఓ.టి. పద్ధతిపై నిర్మించుకొని 8 సం.ముల నాలుగు నెలలు కాలముపాటు నిర్మించుకొనుటకు అనుమతించవలసిందిగా కౌన్సిల్ వారిని కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.ఎఫ్.1-13224/2009).

8/457- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాజీవ్ గాంధీ పార్కు, రాఘవయ్య పార్కు, అంబేద్కర్ పార్కు మరియు కె.యల్.రావు పార్కు లందు ఫుడ్ కోర్టుల నిర్మాణము మరియు నిర్వహణ కొరకు 5 సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చుటకుగాను ది.12-8-2010న సాక్షి దిన పత్రిక నందు బహిరంగ వేలము నోటీసు ప్రచురించడమైనది. సదరు వేలము నోటీసు ప్రకారము ది.23-08-2010న సీల్డు టెండర్లు పిలువబడి బహిరంగ వేలము నిర్వహించబడినది. రాఘవయ్య పార్కు నందు 18x15 చ.అ.ల స్థలము నందు BOT పద్ధతిపై ఫుడ్ కోర్టు నిర్మాణము మరియు నిర్వహణ కొరకు 8 మంది టెండరుదారులు టెండరు నందు పాల్గొనియున్నారు. సదరు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తము సంవత్సరపు అద్దెను ఆఫర్ చేసిన మొదటి ఇద్దరు టెండరుదారుల వివరములు ఈ దిగువ తెలియపరచడమైనది.

**రాఘవయ్య పార్కు నందు 18 x 15 చ.అ.ల స్థలము నందు BOT పద్ధతిపై ఫుడ్ కోర్టు నిర్మాణము మరియు నిర్వహణ :**

| Sl. No. | Name of the Tenderer Sarvasri / Smt. | Construction value fixed by the Office on BOT basis Rs. | Yearly rent offered in Tender Rs. | Yearly rent offered in Open auction Rs. | E.M.D. Paid Rs. |
|---|---|---|---|---|---|
| 1. | V.Malyadri | 3,50,000/- | 25,000/- | 1,85,000/- | 25,000/- |
| 2. | M. Vasu | 3,50,000/- | 1,49,009/- | 1,81,000/- | -- |

రాఘవయ్య పార్కు నందు నగరపాలక సంస్థ వారు సూచించిన ప్రదేశము నందు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగము వారు ఇచ్చిన డిజైన్ ప్రకారము సొంత ఖర్చులతో నిర్మాణము చేసుకొనవలెను. సదరు నిర్మాణము ఒక నెల రోజులలోపు పూర్తి చేయవలెను. టెండరుదారుడే డ్రైనేజీ, కరెంటు, వాటర్ సప్లయి మొదలగునవి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకొనవలెను. ఫుడ్ కోర్టు లందు విక్రయించు ఆహార పదార్థముల రేట్లను నగరపాలక

సంస్థ వారు నిర్ణయించెదరు. సదరు ఫుడ్ కోర్టు పనిచేయు వేళలను నగరపాలక సంస్థ వారిచే నిర్ణయింపబడును.

పై తెల్పిన స్టేట్‌మెంట్ ప్రకారము హెచ్చు మొత్తము సంవత్సరపు అద్దె రూ.1,85,000/-లు ఆఫరు చేసిన శ్రీ వి.మాల్యాద్రి గారికి స్వాధీనము చేసిన తేది నుండి 5 సంవత్సరముల కాలమునకు రాఘవయ్య పార్కు నందు 18 x 15 చ.అ.ల స్థలము నందు BOT పద్ధతిపై ఫుడ్ కోర్టు నిర్మాణము మరియు నిర్వహణకు లీజుకిచ్చుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N2-146043/2010)

9/458- భారత ప్రభుత్వము వారిచే నిర్దేశించబడిన జాతీయ అర్బన్ శానిటేషన్ పాలసీ ప్రకారము ప్రతి సంవత్సరము వివిధ నగరాలయందు అమలు జరుగుచున్న శానిటేషన్ పనులు తదితరముల ఆధారముగా ఉత్తమ నగరపాలక సంస్థలను ప్రకటించుట జరుగుచున్నది. ఈ సంవత్సరము ప్రకటించబడిన నగరాలలో ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తమ నగరపాలక సంస్థగా విజయవాడ నగరపాలక సంస్థ ఎంపిక చేయబడినది. పై పాలసీ యందు అతి ముఖ్యమైన ఇండికేటర్స్‌లో ఓపెన్ డెఫికేషన్ మరియు ఓపెన్ యూరినేషన్ ప్రక్రియ అమలుకు 16 మార్కులు వున్నవి. యిటీవల కాలములో ప్రకటించబడిన రేటింగ్స్‌లో విజయవాడ నగరానికి మొత్తం 16 మార్కులకుగాను 6.4 మార్కులు వచ్చియున్నవి. అందువలన నగరపాలక సంస్థలో ఫ్రీ ఓపెన్ డెఫికేషన్ మరియు ఓపెన్ యూరినేషన్ ప్రక్రియ అమలు చేయుట మరింత అవసరము. అందుకుగాను నగరములోని ఈ దిగువ పేర్కొనబడిన 34 ప్రాంతములందు మరియు అవసరమైన అదనపు ప్రాంతాలలో ఓపెన్ డెఫికేషన్ మరియు ఓపెన యూరినేషన్ ప్రక్రియ అరికట్టవలసి వున్నది. అందుకుగాను ఆయా ప్రాంతాలలో ఆడవారికి మరియు మగ వారికి ఒక్కొక్క వాటర్ క్లోజెట్ ఉండు విధముగాను మరియు ఆడ వారికి-1, మగవారికి-2 యూరినల్స్ ఉండు విధముగా మోడరన్ టాయిలెట్స్ నిర్మించవలసిన అవసరము ఉన్నది.

| వ. నెం. | శానిటరీ డివిజన్ నెంబరు | నిర్మించతలపెట్టిన ప్రాంతము |
|---|---|---|
| 1 | 19 | ఘంటశాల సంగీత కళాశాల ఉత్తరము వైపు, ఫుడ్ జంక్షన్ వద్ద |
| 2 | 21 | వినోద టాకీస్ ముందర |
| 3 | 23 | పిచ్చయ్య వీధి, చెన్నుపాటి పెట్రోలు బంక్ కార్నర్ |
| 4 | 24 | నిమ్మతోట సెంటర్, విశాలాంధ్ర రోడ్డు, మొగల్రాజపురం |
| 5 | 24 | ఎ.ఎస్. రామారావు రోడ్డులోని నవోదయ పబ్లిక్ స్కూల్ ముందర, ప్రజాశక్తి నగర్ |
| 6 | 24 | ప్రజాశక్తి నగర్, నైస్ బార్ అండ్ రెస్టారెంట్ దగ్గర |
| 7 | 24 | మొగల్రాజపురం, ఎర్ర మేడ రోడ్డు, శివాలయం వద్ద |
| 8 | 24 | సున్నపుబట్టీ సెంటర్, అమ్మా కళ్యాణ మండపం బస్ స్టాండ్ వద్ద |
| 9 | 26 | గుణదల మెయిన్ రోడ్డు, రాంగోపాల్ థియేటర్ వద్ద |
| 10 | 26 | లూర్దు నగర్‌లోని మేరీమాత చర్చ్ ప్రక్కన |
| 11 | 29 | పంట కాలువ రోడ్డు, పటమట |
| 12 | 32 | పెట్రోల్ బంక్ మరియు వరుణ్ బిల్డింగ్ మధ్యన, బెంజ్ సర్కిల్ వద్ద |
| 13 | 32 | ఐ.టి.ఐ. రోడ్డులోని అమ్మా కళ్యాణ మండపము వద్ద |
| 14 | 32 | ప్రకాశం రోడ్డు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా |
| 15 | 29 | ఆటోనగర్ గేట్ ప్రక్కన, మహాత్మా గాంధీ రోడ్డు |

| | | |
|---|---|---|
| 16 | 33 | కృష్ణలంక, రామాలయం వద్ద |
| 17 | 33 | రాణిగారితోట, సిమెంట్ గోడౌన్ వద్ద |
| 18 | 2 | చేపల మార్కెట్ వద్ద |
| 19 | 3 | విద్యాధరపురములోని సితార సెంటర్ బైపాస్ రోడ్డు |
| 20 | 14 | సింగ్ నగర్‌లోని పప్పుల సెంటర్ వద్ద |
| 21 | 16 | పాయకాపురం మెయిన్ రోడ్డులోని మార్కెట్ సెంటర్ వద్ద |
| 22 | 17 | పాయకాపురం వడ్డెర కాలనీ క్రాస్ రోడ్డు, ఉడా కాలనీ మెయిన్ రోడ్డు వద్ద |
| 23 | 17 | రాజీవ్ నగర్ మెయిన్ రోడ్డు |
| 24 | 1 | స్వాతి రోడ్డు ఆర్.ఆర్. చికెన్ సెంటర్ వద్ద |
| 25 | 1 | ఆర్.టి.సి. వర్క్సు షాపు రోడ్డు, బస్ స్టాండ్ ప్రక్కన |
| 26 | 1 | స్వాతి రోడ్డు, హౌసింగ్ బోర్డు కాలనీ ఎదురుగా |
| 27 | 3 | విద్యాధరపురములోని చెరువు సెంటరు వద్ద |
| 28 | 2 | స్వాతి సెంటర్, భవానీపురం |
| 29 | 2 | గోరిల దొడ్డి సెంటర్ |
| 30 | 10 | బి.ఎస్.ఎన్.ఎల్., ఆఫీసు వెనుక ప్రక్క, కాళేశ్వర రావు మార్కెట్ |
| 31 | 10 | వస్త్రలత వెనుక ప్రక్కన |
| 32 | 10 | వెస్ట్ రైల్వే బుకింగ్ ఆఫీస్ ఎదురుగా, రాజకుమారి థియేటర్ వద్ద |
| 33 | 11 | సింగ్‌నగర్, డాబా కొట్ల సెంటర్ |
| 34 | 13 | న్యూ రాజరాజేశ్వరి పేట, ఆటో స్టాండ్ వద్ద |

పై ప్రాంతాలలో మోడరన్ టాయిలెట్స్ బి.ఓ.టి. పద్ధతిపై నిర్మించుటకు అవసరమగు చర్యలు తీసుకొనుటకు, టెండర్లు పిలుచుటకు మరియు సదరు నిర్మాణ ప్రక్రియను బి.ఓ.టి. పద్ధతిపై కేటాయించుటకు అవసరమగు అన్ని చర్యలను తీసుకొను అధికారమును కమీషనరు గారికి యిచ్చుటకు కౌన్సిల్ వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.1-103139/2010)

10/459- ది.6-8-2010వ తేది గల కౌన్సిల్ వారి తీర్మానము నెం.134 నందు యూజర్ ఛార్జెస్ ప్రతిపాదన తిరస్కరించబడినది. అందుపై సదరు విషయమును ది.17-9-2009 గల లేఖ యందు ప్రభుత్వము వారికి కమీషనరు నివేదించగా ప్రభుత్వము వారు ది.21-8-2010, జి.ఓ.ఆర్.టి. నెం.973 గల ఉత్తర్వుల యందు కౌన్సిల్ వారి తీర్మానము రద్దు చేయుచూ ఉత్తర్వులు యిచ్చినారు. అందుపై సదరు జి.ఓ. రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది. (ఆర్.సి.ఎఫ్.2-163019 / 2008).

శ్రీ ఖాదర్, 27వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

11/460- భవానీపురం నందు గల క్రాంబే రోడ్డుకు మాజీ మున్సిపల్ ఛైర్మన్ దివంగత ప్రముఖ నాయకులు "Sri S.M.A. Khuddus" గారి రోడ్డుగా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.347, తేది: 04-08-2010 నందు వాయిదా వేయడమైనది)

శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, 18వ వార్డు మెంబర్ గారు మరియు డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-

12/461- 18వ డివిజన్‌లోని గిరిపురం జిల్లా రాములు వీధిలో గల కమ్యూనిటీ హాలుకి ఇప్పటి వరకు ఏ పేరు లేనందున ఈ కమ్యూనిటీ హాల్‌కి గొ. కీ.శే. నందిగం ఏసురత్నం గారి కమ్యూనిటీ హాలుగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

గిరిపురంలో O.D.A. ద్వారా కట్టిన ఈ కమ్యూనిటీ హాలుకు ఇప్పటి వరకు ఏ పేరులేనందున స్థానిక పెద్దలు కీ.శే. నందిగం ఏసురత్నం గారు ఈ పేదలవాడలో ఎంతో మందికి విద్యా బుద్ధులు నేర్పించుటలో గానీ వారు స్వయముగా ఉపాధి కల్పించుకొనుటకు చేతి వృత్తుల పనిని ప్రోత్సహించి ఈ పేదల బస్తీలో పరిశుభ్రమైన రోడ్లను ఏర్పాటు చేయుటకు స్థానిక ప్రజలకు అవగాహన కల్పించి చెడు అలవాట్లకు వెళ్ళకుండా స్థానిక ప్రజలకు తలలో నాలుకగా వుండుట ఎంతో మందికి సహాయకారి అయినటువంటి గొ. కీ.శే. నందిగం ఏసురత్నం గారి పేనును పై తెల్పిన కమ్యూనిటీ హాలుకు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.417, తేది: 04-08-2010 నందు వాయిదా వేయడమైనది)

శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

13/462- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీపేట నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద 60 అడుగుల రోడ్డు ప్రక్కన మన మాజీ ముఖ్యమంత్రి వర్యులు, పేద, బడుగు బలహీన వర్గాల నాయకుడు - శ్రీ నందమూరి తారక రామారావు గారి విగ్రహం అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ వెంకట సత్యన్నారాయణ, 1వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

14/463- 1వ డివిజన్‌లోని తుంగం రాములు అడ్డ రోడ్డుకు ఏ పేరులేనందున ఆ ప్రాంతంలో గత 50 సంవత్సరములుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన "సిద్దె వెంకటేశ్వర రావు (లేటు) గారి పేరున డోర్ నెం.44-14/3-14 నుండి 44-14/13-17/1 వరకు పై పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఖాదర్, 27వ వార్డు మెంబర్ మరియు శ్రీ బుద్దా జగన్నాధం, 25వ వార్డు మెంబరు గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:-

15/464- విజయవాడ గట్టు వెనుక విద్యాధరపురం, భవానీపురం ప్రాంత ప్రజలకు గల ఏకైక హిందూ స్మశాన వాటిక చాలా అధ్వాన్నంగా కలదు. కావున కృష్ణలంక స్వర్గపురిలో వున్న విధంగా షెడ్స్ మరియు స్నానపు సౌకర్యములు లేక కొండ వెనుక ప్రాంత ప్రజలు త్రీవ ఇబ్బందులకు గురిఅవుచున్నారు. కావున వెంటనే గట్టు వెనుక గల హిందూ స్మశాన వాటికకు వెంటనే సదుపాయములు ఏర్పాటు చేయగలరని ప్రతిపాదించుచున్నాము.

శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

16/465- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీపేట నందు నిర్మించిన కమ్యూనిటీ హాలుకి కీ.శే. శ్రీమతి ఎరుబోతు అక్కమ్మ గారి పేరు పెట్టవలసినదిగా కోరుచూ మన కార్పోరేషన్‌కి రూ.25,000/-లు విరాళంగా ఇచ్చుటకు వారి కుమారులు ముందుకు వచ్చియున్నారు. కనక పై తెలిపిన కమ్యూనిటీ హాల్‌కు కీ.శే. శ్రీమతి ఎరుబోతు అక్కమ్మ గారి పేరున నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి యం.వి.రత్నబిందు, మేయరు గారి ప్రతిపాదన:-

17/466- డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, అభిమాన సంఘం వారి అర్జీ మేరకు ఈ క్రింది ప్రతిపాదనను ప్రవేశపెట్టుచున్నాను:

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి 3 చదరపు అడుగుల ఎత్తు - చదరము మరియు 3 చదరపు అడుగుల దిమ్మ చదరం, ఉడా కార్యాలయం మరియు మహిళా మండలి కార్యాలయం ప్రహరీ గోడ ప్రక్కన దిమ్మ కట్టుటకు, విగ్రహ ప్రతిష్ట చేయుటకు వారి యొక్క స్వంత ఖర్చుతో ఏర్పాటు చేసుకొనుగలమని తెలిపినారు. మరియు సదరు విగ్రహ ప్రతిష్ట ట్రాఫిక్‌నకు ఏ విధమైన అంతరాయం కలుగదని తెలిపినారు.

కావున సదరు విగ్రహ ప్రతిష్ట కొరకు ఉడా కార్యాలయం మరియు మహిళా మండలి కార్యాలయం ప్రహరీ గోడ ప్రక్కన స్థలం కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

18/467- 9వ డివిజన్‌లో వివేకానంద కాలనీలో (R.R. గార్డెన్స్‌లో) గీతా అపార్టుమెంట్ ఎదురు వీధికి బొలిశెట్టి అప్పారావు గారు గత 25 సంవత్సరములుగా ఆ వీధిలో మంచి, చెడులు చూస్తూ ఇప్పుడు ఎస్.వి. ల్యాంపులు వేయటానికి రూ.30,000/-లు విరాళం ఇచ్చినారు. కాబట్టి ఆ రోడ్డులోని వారు ఆ కాలనీ కమిటీ వారు "బొలిశెట్టి వారి వీధి" గా పేరు పెట్టవలసినదిగా కోరుచున్నారు. కాబట్టి పై పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

19/468- 54వ డివిజన్ అజిత్‌సింగ్ నగర్‌లో విష జ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూలతో ప్రజలు అనారోగ్యమునకు గురియగుచున్నారు. కనుక డివిజన్‌లో గుజ్జల సరళాదేవి కళ్యాణ మండపము ముందు వున్న అర్బన్ హెల్త్ సెంటర్ నందు రక్త పరీక్షలు చేయుటకు చర్యలు తీసుకొనగలరని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ నడకుదిటి సుబ్బరాజు, 12వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

20/469- స్థానిక 12వ డివిజన్‌లోని (చేపల మార్కెట్) నటరాజన్ గుల్జార్ వంతెన నుండి NTR సర్కిల్ వరకు గల పంట కాలువ రోడ్డుకు డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రోడ్డుగా నామకరణము చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

21/470- స్థానిక 12వ డివిజన్‌లోని ఈ క్రింది డోర్ నెం.65-5-1 నుండి 65-5-22 వరకు; 66-2-16 నుండి 66-2-22/3 వరకు; 66-3-8 నుండి 66-3-11 మరియు 66-4-7 నుండి 66-4-11 నెంబర్లు గల వీధికి సందు పెద్ద రంగయ్య వీధిగా నామకరణము చేయవలసినదిగా ఆ వీధిలోని ప్రజలు కోరియున్నారు. కావున ఆ వీధికి "సందు పెద్ద రంగయ్య వీధి" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

22/471- పటమట 12వ డివిజన్ పరిధిలోని సర్కిల్-3 కార్యాలయమునకు బందరు రోడ్డుకు మధ్యన గల ఖాళీ స్థలములో (సర్కిల్-3 కార్యాలయము ఉత్తరం వైపు) మహా నేత అపార భగీరధుడు స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని స్థానిక ప్రజల కోరిక మేరకు ప్రతిష్టించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

23/472- పటమట హైస్కూల్ రోడ్డు 9వ డివిజన్‌లోని స్థానిక ప్రజల మహానేత, సంక్షేమాల స్ఫూర్తిదాత, దివంగత ముఖ్యమంత్రి డాక్టరు ఏడుగూరి సందింటి రాజశేఖర్ రెడ్డి గారి నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు స్థానిక ప్రజలు, విగ్రహ కమిటీ సభ్యులు కోరినందున డాక్టర్. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని స్థానిక రెల్లీస్ కాలనీలో చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంకి ఉత్తరం వైపు గల ఖాళీ స్థలములో విగ్రహం ఏర్పాటుకు అనుమతి కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

24/473- స్థానిక 12వ డివిజన్‌లోని ఈ క్రింది డోర్ నెంబర్లు: 64-1-17 నుండి 64-1-25 వరకు గల వీధికి వల్లూరు చలపతి రావు వీధిగా నామకరణం చేయవలసినదిగా ఆ వీధిలోని ప్రజలు కోరియున్నారు. కావున ఆ వీధికి "వల్లూరు చలపతి రావు వీధి" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-

25/474- చెత్తపై పన్నువేసే G.O.Ms. No.973 ను తక్షణమే ఉపసంహరించాలని కోరుతూ ది.6-8-2009న చేసిన కౌన్సిల్ తీర్మానము నెం.134 ను తక్షణమే అమలు చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానారెడ్డి, 56వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-

26/475- 56వ డివిజన్‌లో ప్రశాంతినగర్ నివాసి కీర్తిశేషులు: కృష్ణా జిల్లా స్వాతంత్ర్య సమర యోధుల సంఘం అధ్యక్షులు, సంఘ సేవకులు అయిన అవ్వా వెంకట అప్పారావు గారి కాంశ్య విగ్రహం A.V.S. రెడ్డి రోడ్డు ప్రశాంతి నగర్‌వోవు 4 రోడ్ల కూడలి విజయవాడ - నూజివీడు రోడ్డు డివైడరు మధ్య సదరు కీర్తిశేషులు: అవ్వా వెంకట అప్పారావు గారి కుటుంబ సభ్యులు మరియు ప్రశాంతి నగర్ వెల్ఫేర్ సొసైటీ వారు కోరుచున్నారు. కావున విగ్రహ ప్రతిష్ట కొరకు ప్రతిపాదన ఆమోదించవలసినదిగా కోరడమైనది.

27/476- 56వ డివిజన్ - వాంబే కాలనీలో నిర్మించి ఎలాట్ చేసిన A బ్లాకు - C1 - C2 మరియు H బ్లాకు G+3 పునరావాస గృహ సముదాయములకు మరియు నిర్మాణము పూర్తి కావస్తున్న రాజీవ్ గృహ కల్ప గృహముల కాలనీలకు, G+3 నిర్మాణము పూర్తి కావస్తున్న ప్లాట్లకు మొత్తం 5 ప్రాంతములకు కీ.శే. డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కాలనీలుగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

28/477- 56వ డివిజన్ - వాంబే కాలనీలో నిర్మించబోతున్న కళ్యాణ మండపమునకు (కమ్యూనిటీ హాల్) స్వర్గీయ ప్రియతమ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి పేరుతో నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి వీరమాచనేని లలిత, 43వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-

29/478- నగరపాలక సంస్థ "జవహర్‌లాల్ నెహ్రూ మార్గ్ (B.R.T.S)" నందు "ప్రభుత్వ సంగీత కళాశాల" ఫుడ్ జంక్షన్ వద్ద గల రోడ్ల కూడలికి మాజీ కేంద్ర మంత్రివర్యులు రెండు పర్యాయములు విజయవాడ పార్లమెంట్ సభ్యులుగా పనిచేసిన స్వర్గీయ పర్వతనేని ఉపేంద్ర గారి జ్ఞాపకార్థం "పర్వతనేని ఉపేంద్ర చౌక్" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

30/479- నగరపాలక సంస్థ దుర్గాపురం సాంబమూర్తి రోడ్డు మసీదు వద్ద గల వాకింగ్ ట్రాక్ కాలువ అంచు వైపు లోనికి క్రుంగుట వలన అడుగు లోతు పడిపోయినది. దానికి రిటైనింగ్ వాల్ ఏర్పాటుచేసి, రిపేరు చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

31/480- నగరపాలక సంస్థ బావాజీపేట 2, 3 రోడ్డునకు అనగా ఆంధ్ర రత్న రోడ్డు ఆగిన దగ్గర నుండి వచ్చు రోడ్డునకు "శ్రీమతి కొల్లిమర్ల రామతులశమ్మ" గారి పేరు పెట్టుటకు ప్రతిపాదించడమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

32/481- విజయవాడ నగరంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

33/482- విజయవాడ నగరంలో నివసించే జనాభాలో అధిక శాతం మధ్య తరగతి కుటుంబీకులు. వారిలో ఎక్కువ శాతం అద్దె గృహములలో ఉంటున్న వారు ఎక్కువ. వారి అందరినీ గుర్తించి (RAY) రాజీవ్ ఆవాస్ యోజన పథకంలో ఇళ్ళు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

34/483- 14వ డివిజన్ సుమారు 60 సంవత్సరముల చరిత్ర ఉన్నటువంటి ప్రాంతం. VMC గా ఏర్పడి 25 సంవత్సరములు నిండినా, ఇంకా మట్టి రోడ్లలో ప్రజలు నడవవలసిన పరిస్థితి. తక్షణం డివిజన్‌లోని మట్టి రోడ్లను సి.సి., బి.టి., రోడ్లుగా వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

35/484- 52వ డివిజన్ నూజివీడు రోడ్డు నుండి న్యూ రాజరాజేశ్వరీపేటకు వెళ్ళు రహదారి 30 అడుగులు వుంది. బస్‌లు, లారీలు మరియు ఇతర వాహనములు ఎక్కువగా తిరగడం వలన పూర్తిగా ట్రాఫిక్ జామ్ అయి ప్రజలు చాలా ఇబ్బందులకు గురియగుచున్నారు. కనుక 60 అడుగుల రోడ్డుగా వెడల్పు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు; శ్రీ షేక్ కరీముల్లా, 33వ వార్డు మరియు
శ్రీ పత్తి నాగేశ్వర రావు, 28వ వార్డు మెంబర్‌గార్ల ప్రతిపాదన:-

36/485- రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన G.O.No.973 వలన విజయవాడ నగర ప్రజలపై అధిక భారం పడుచున్నది. కావున ఆ జి.ఓ.ను తక్షణం రద్దు పరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

37/486- విజయవాడ నగరంలో గత కౌన్సిల్ తీర్మానం నెం.134, తేది: 6-8-2009ను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేస్తూ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ జి.ఓ. నెం.973, తేది: 21-8-2010ను వెంటనే ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ బుద్ధా జగన్నాధం, 25వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

38/487- 25వ డివిజన్ మల్లిఖార్జునపేట నందు గల డోర్ నెం.10-14-9 నుండి 10-14-28 వరకు గల వీధి మెట్ల మార్గమునకు ఆ ప్రాంత ప్రజలకు ఎంతో మేలుచేస్తూ ఒన్ టౌన్‌లో "బాల రమణయ్య కూల్‌డ్రింక్ షాపు సెంటర్" గా నానుడి వున్న "శ్రీ బాల రమణయ్య గారి వీధి" గా నామకరణం చేయగలరని ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

39/488- కార్పోరేషన్ పరిధిలో వున్న బందరు రోడ్డుకి బెంజి కంపెనీ వద్ద నుండి కార్పోరేషన్ లిమిట్స్ వరకు (చెక్ పోస్టు సెంటర్) సైడు డ్రైన్స్ కానీ, ఫుట్‌పాత్‌లు గాని సరిగా లేవు. కావున వీలైనంత త్వరగా డ్రైన్స్, ఫుట్‌పాత్‌లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

40/489- కార్పోరేషన్ పరిధిలో గల బందరు రోడ్డులో వున్న N.T.R. విగ్రహం క్రింద వున్న కల్వర్టుకి J.D. నగర్ వద్ద కల్వర్టుకి మ్యాన్‌హోల్స్ పెట్టుటకు నైషనల్ హైవే పర్మిషన్ ఇవ్వవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ జల్లి విల్సన్, ఎం.ఎల్.సి., గారి ప్రతిపాదన:-

41/490- 2010-11 సంవత్సరములో కేటాయించిన నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమం (CDP) నిధుల నుండి 5 లక్షల రూపాయలు మొదటి విడతగా విజయవాడ నగరం, 29వ డివిజన్, ఊర్మిళానగర్‌లో పేద ప్రజలు నివసించే ప్రాంతంలో కళ్యాణ మండపం నిర్మాణం కొరకు కేటాయించగా, దానికి సంబంధించిన అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్, కృష్ణా జిల్లా కలెక్టరు గారు పంపిన లేఖను యిందుతో జతపర్చుచున్నాను.

ఆ ప్రాంత కార్పోరేటర్ శ్రీ కోటేశ్వర రావు గారి అభ్యర్ధనపై గౌరవ మేయరు గారితో స్వయంగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి స్థల నిర్ధారణ చేయడం కూడా జరిగినది. కళ్యాణ మండప నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించగలరు.

ఈ కళ్యాణ మండపమునకు ప్రముఖ సంఘ సేవకులు "శ్రీ జంధ్యాల సీతారామాంజనేయ శాస్త్రి మున్సిపల్ కార్పోరేషన్ కళ్యాణ మండపము" గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

42/491- ఫన్‌టైమ్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నందు గౌరవనీయులైన మేయరు గారిని, స్థానిక M.L.A. గారిని మరియు స్థానిక కార్పోరేటర్‌ను ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఉంచవలసినదిగా ది.16-4-2010న జరిగిన కౌన్సిల్‌లో తీర్మానము నెం.46 నందు ప్రతిపాదనను ఆమోదించుచూ తీర్మానించినారు. కానీ ది.8-8-2010న జరిగిన జనరల్ బాడీ మీటింగ్‌కు పై సభ్యులు ఎవరినీ మీటింగ్‌కు ఆహ్వానించడం కానీ, ఎజెండా పంపడం కానీ జరుగలేదు.

ఫన్‌టైమ్స్‌కి కమీషనరు గారు ప్రెసిడెంటుగా ఉండికూడా కౌన్సిల్ తీర్మానం అమలుపర్చకపోవడం గురించి, కౌన్సిల్ నందు చర్చించుటకు ప్రతిపాదించుచున్నాను.

43/492- కార్పోరేషన్ పరిధిలో గల వాటర్ టాక్స్ వసూలు విధానంపైన, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నెలవారీ టాక్స్ వసూలుపైన సరిఅయిన విధానం లేకపోవుట వలన కార్పోరేషన్ ఆదాయమునకు నష్టం కలుగుచున్నది. కావున ఈ విధానముపై కౌన్సిల్‌లో చర్చించి సరిఅయిన విధానం చేయునట్లు ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

44/493- 42వ డివిజన్‌లోని అలంకార్ థియేటర్ దగ్గర నుండి సాంబమూర్తి రోడ్డు గవర్నమెంట్ హాస్పిటల్ వరకు ఎక్కువగా ఎటువంటి ట్రాఫిక్ ఉండదు. కారణం ప్రక్కనే ఏలూరు రోడ్డు 80'-00" కలిగివున్నది. అలంకార్ నుండి బాటా కంపెనీ, తాలూకా మీదుగా గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు కూడా 80'-00" వున్నది. ఈ రెండు రోడ్ల మధ్య వున్న సాంబమూర్తి రోడ్డు "ఉడా" వారి మాస్టర్ ప్లాన్‌లో 80'-00" రోడ్డుగా మార్కు చేయుట వలన ప్రజలు కొత్త ప్లానుల కొరకు తీవ్ర ఇబ్బందులకు గురియగుచున్నారు. ఈ రోడ్డుకు ఎక్కువ ట్రాఫిక్ వుండదు. కావున ఈ రోడ్డును 60'-0" రోడ్డుగానే మార్కు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పి. లక్ష్మీతులసి, 45వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

45/494- 45వ డివిజన్ మధురానగర్‌లో డోర్ నెం.21-12-1 నుండి డోర్ నెం.21-12-43 నెంబర్ వరకు కొబ్బరి తోట అని పిలువబడు వీధికి పేరు లేదు. ఆ వీధికి దివంగత "కోలా సన్యాసిరావు వీధి" గా పేరు పెట్టవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

46/495- 36వ డివిజన్‌లో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ప్రక్కన కొండపైన రిటైనింగ్ వాల్ కూలిపోయి ఒక ఇంటిపైనపడి ఇల్లు కూలిపోయినది. దానిని వెంటనే నిర్మించాలి. ఇళ్ళు లేక నిరాశ్రయులైనారు. కావున రిటైనింగ్ వాల్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

47/496- సుందరయ్య కాలనీ (ఫ్రెజర్‌పేట) కొండ మీద బడుగు వెంకటేశ్వర రావు ఇంటి ప్రక్కన రిటైనింగ్ వాల్ లైలా తుఫానులో పడిపోయినది. ఆ ప్రక్కన ఇళ్ళు కూడా కూలిపోయే ప్రమాదము వున్నది. అధికారులు చూచి వెళ్ళుచున్నారు. కానీ రిటైనింగ్ వాల్ నిర్మించలేదు. ఎప్పుడు ఏ ప్రమాదం ఏర్పడి ప్రాణాలు పోతాయోనని ప్రజలు భయపడుచున్నారు. వెంటనే రిటైనింగ్ వాల్ నిర్మించవలసినదిగా ప్రతిపాదన.

48/497- ఫ్రైజర్‌పేట సుందరయ్య కాలనీలో యూసఫ్ ఖాన్ వీధిలో మట్టి రిటైనింగ్ వాల్ వర్షమునకు కూలిపోయి ఇళ్ళమీద పడిపోతుంది. ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం వున్నది. అధికారులు చూసివెళ్ళినారు. ఇంత వరకు రిటైనింగ్ వాల్ నిర్మించలేదు. వెంటనే నిర్మించవలెను.

49/498- అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ చిన్నది అగుట వలన కొండపై నివసించే 25,000 మంది ప్రజలు ఫంక్షన్లు జరుపుకొనుటకు తీవ్ర యిబ్బందులకు గురియగుచున్నారు. కొండపై మెట్లు వలన వర్షమువస్తే చాలా ప్రమాదములు ఏర్పడుచున్నవి. ఇప్పుడు వున్న కమ్యూనిటీ హాల్ స్థానములో పెద్ద కళ్యాణ మండపం నిర్మించవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

50/499- 36వ డివిజన్ వించిపేట అంబేద్కర్ హిల్స్ ఏరియాలో 2 లక్షల గ్యాలన్ల వాటర్ ట్యాంక్ ప్రక్కన పెద్ద పెద్ద రాళ్ళతో, మట్టితో నిర్మించిన పెద్ద మట్టి దిబ్బ, వర్షములకు కరిగిపోయి ప్రక్కన ఇళ్ళపైపడి ప్రాణాలు పోయే ప్రమాదము కలదు. కావున వాటర్ ట్యాంక్ వద్ద రిటైనింగ్ వాల్ వెంటనే నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

51/500- 36వ డివిజన్ వించిపేటలో S.W.M.U. Boys School పల్లం అగుట వలన డ్రైయిన్లలో ప్రవహించే నీరు స్కూల్ ఆవరణలోకి ప్రవేశించుచున్నది. వెంటనే స్కూల్ ఆవరణలో గ్రౌండ్‌లో మెటల్ స్టీల్ (కంకర మట్టి) వేసి గ్రౌండ్ ఎత్తు పెంచవలెను. లేని యెడల ఉర్దూ స్కూల్‌లోకి వర్షము నీరు ప్రవేశించుచున్నది. కావున స్కూలు ఆవరణ మెరక చేయవలసినదిగా ప్రతిపాదన.

<u>శ్రీ వెంకట సత్యన్నారాయణ, 1వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-

52/501- మాజీ మంత్రివర్యులు శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గారు తన స్వంత ఖర్చుతో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి కాంశ్య విగ్రహమును Executive Club ముందు భాగమున ప్రతిష్టింప చేయుటకు కౌన్సిల్ అనుమతి కొరకు ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి పి.లక్ష్మీ తులసి, 45వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-

53/502- నగరంలో ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్‌లు (జ్వరాలు) ప్రభలుతున్నందున వాటిని నివారించుటకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించవలసినదిగాను దానిలో భాగంగా పారిశుధ్య కార్మికులకు కావలసిన పనిముట్లు, చీపుర్లు (నెలకు రెండుసార్లు) గంపలు, ట్రై సైకిళ్ళు, బ్లీచింగ్ మరియు పుష్ కార్ట్స్ (తోపుడు బళ్లు) కొరత లేకుండా సరఫరా చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

54/503- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మహాప్రస్థానం వెహికల్స్ రెండు తిరుగుచున్నవి. రోజు రోజుకు నగరం విస్తరించి నగర జనాభా పెరుగుతున్న దృష్ట్యా నగరపాలక సంస్థ 3 సర్కిల్స్‌కు, ఒక్కొక్క వెహికల్ చొప్పున మరొక మహాప్రస్థానం వెహికల్‌ను ఏర్పాటు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ నడకుదిటి సుబ్బరాజు, 12వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-

55/504- విజయవాడలోని ప్రతి ఇంటికీ ఇంటి పన్ను యొక్క డిమాండ్ నోటీసును ప్రతి ఆరు నెలలకు ఇంటింటికీ నోటీసు వెళ్ళునట్లు చర్య తీసుకొనుచూ మరియు గతంలో పాత ఇళ్ళకు తక్కువ పన్ను (పెద్ద స్థలములో ఇళ్ళకు) కొత్తగా నిర్మించిన ఇళ్ళకు ఎక్కువ పన్ను (చిన్న స్థలములో ఇళ్ళకు) వున్నవి. వాటిని మన కార్పోరేషన్ సిబ్బంది మన పరిమితిలో ఉన్న రూల్స్ ప్రకారం సరిచేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కాజ సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

56/505- విజయవాడ గిరిపురం జిల్లా రాములు వీధిలో ఓ.డి.ఏ., ప్రాజెక్టు నిధుల ద్వారా నిర్మించిన కమ్యూనిటీ హాలునకు నిస్వార్థ ప్రజా సేవకురాలు, పేద, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహిళా సంఘ సంస్కర్త. "శ్రీమతి మానికొండ సూర్యావతి నగరపాలక సంస్థ కుట్టు శిక్షణా కేంద్రము"గా నామకరణం కౌన్సిల్ తీర్మానము నెం.263, తేది: 3-12-1998న ఆమోదించబడినది. ఈ తీర్మానము ట్రాఫిక్, స్పోర్ట్సు కమిటీ తీర్మానము నెం.9, తేది: 17-9-1998 ప్రకారం ఆమోదించిన తీర్మానము ననుసరించబడి చేయబడినది. కావున ఈ బిల్డింగ్‌నకు "శ్రీమతి మానికొండ సూర్యావతి నగరపాలక సంస్థ మహిళా కుట్టు శిక్షణా కేంద్రం"గా నేమ్ బోర్డుని ఏర్పాటు చేయుటకు వెంటనే తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ పత్తి నాగేశ్వర రావు, 28వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

57/506- దేసు సుబ్బారావు కళ్యాణ మండపం కుడి వైపు 2nd Cross Roadకి 76-14-241-A/2 నుండి 76-14-243/7 రోడ్డుకి వసంత కొండల రావు వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

58/507- భగత్‌సింగ్ రోడ్డు (PRK బిల్డింగ్) లో కుడి వైపు 2nd Cross Roadకి 76-6-83 నుండి 76-6-90/7 వరకు రోడ్డుకి కాకర్ల వారి వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ శిష్ట్లా రామలింగమూర్తి, 51వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

59/508- 51వ డివిజన్ నందలి అనేక వీధులకు ఏ విధమైన పేర్లు లేనందున ఆయా వీధులలో చాలా కాలముగా నివసించుచూ అనేక ప్రజాహిత కార్యక్రమములు జరిపిన వారి పేర్లను ఆ ప్రాంత ప్రజల అంగీకారముతో సూచించుచూ కౌన్సిల్ అనుమతికి తీర్మానించుచున్నాను.

| | | |
|---|---|---|
| 1 | డోర్ నెం.20-6-15 నుండి 20-6-21 మరియు 20-6-22 నుండి 20-6-28. | ఈ డోర్ నెం. మధ్యనున్న వీధికి "తూములూరి వెంకన్న" వీధి |
| 2 | డోర్ నెం.20-6-35 నుండి 20-6-53 మరియు 20-6-51/1 నుండి 20-6-66. | ఈ డోర్ నెం. మధ్యనున్న వీధికి "ఆకెళ్ళ వారి వీధి" |
| 3 | డోర్ నెం.20-6-103 నుండి 20-6-109 మరియు 20-6-110 నుండి 20-6-113. | ఈ డోర్ నెం. మధ్యనున్న వీధికి "కొత్తపల్లి దీక్షితులు గారి వీధి" |
| 4 | డోర్ నెం.20-6-71/A నుండి 20-6-84 మరియు 20-6-85 నుండి 20-6-101. | ఈ డోర్ నెం. మధ్యనున్న వీధికి "ముదిగంటి వారి వీధి" |
| 5 | డోర్ నెం.20-6-152 నుండి 20-6-153 మరియు 20-6-166 నుండి 20-6-166/2. | ఈ డోర్ నెం. మధ్యనున్న వీధికి "కాంతారావు వీధి" |
| 6 | డోర్ నెం.20-6-173 నుండి 20-6-176/2 మరియు 20-6-177 నుండి 20-6-179. | ఈ డోర్ నెం. మధ్యనున్న వీధికి "పెరుమాళ్ళ వెంకటేశ్వర రావు వీధి" |
| 7 | డోర్ నెం.20-6-136 నుండి 20-6-137/1 మరియు 20-6-153 నుండి 20-6-221/1. | ఈ డోర్ నెం. మధ్యనున్న వీధికి "గుడిపల్లి వారి వీధి" |

| | | |
|---|---|---|
| 8 | డోర్ నెం.20-7-1/A నుండి 20-4-41 మరియు 20-7-34 నుండి 20-4-139. | ఈ డోర్ నెం. మధ్యనున్న వీధికి "డా.అంబేద్కర్ వీధి" |
| 9 | డోర్ నెం.20-6-226 నుండి 20-6-239 మరియు 20-6-240 నుండి 20-6-256/1. | ఈ డోర్ నెం. మధ్యనున్న వీధికి "పరసు వారి వీధి" |
| 10 | డోర్ నెం.20-6-181 నుండి 20-6-185 మరియు 20-6-195 నుండి 20-6-201/1. | ఈ డోర్ నెం. మధ్యనున్న వీధికి "అంగలకుర్తి వారి వీధి" |
| 11 | డోర్ నెం.20-6-22 నుండి 20-7-32 మరియు 20-6-43 నుండి 20-6-261. | ఈ డోర్ నెం. మధ్యనున్న వీధికి "శిష్లా వారి వీధి" |
| 12 | అద్వైతా అపార్టుమెంట్‌కు దక్షిణముగా శివాలయం వీధికి దక్షిణము వైపు వున్న డెడ్ ఎండ్ రోడ్డునకు | "వేలమూరివారి వీధి" |

శ్రీ ముసునూరి సుబ్బారావు, 2వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

60/509- 2వ డివిజన్ APIIC కాలనీలో మసీదు వెనుక వున్న కాలనీకి స్థానికులందరి అభ్యర్ధన మేరకు ముస్లిం సోదరులకు దేవుడయిన అహ్మాద్ పేరుతో "అహ్మాద్ నగర్" అని పేరు పెట్టవలసిందిగా కోరుచున్నాను.

61/510- ఈ క్రింది పేర్లను ఉదహరించిన వీధులకు ఏ పేర్లు లేనందున మరియు సదరు వ్యక్తులు కరెన్సీనగర్ కమ్యూనిటీ హాలు నిర్మాణం నిమిత్తం ఒక్కొక్కరు రూ.20,000/-లు విరాళంగా ఇచ్చినారు. కావున సదరు పేర్లను పెట్టవలసినదిగా కాలనీ కమిటీ వారు ఏకగ్రీవముగా ఆమోదించి కోరియున్నారు. కావున ఏకగ్రీవముగా ఆమోదించగలందులకు కౌన్సిల్ వారి ముందుంచుచున్నాను.

1) 48-11/3-6-1 నుండి 48-11/3-6-3 వరకూ గల వీధికి "జాయ్ వీధి" అని నామకరణం చేయవలయును.
2) 48-11/6-2A నుండి 48-11/8-7 వరకూ గల వీధికి "హొనుగుమాటి వారి వీధి" అని అని పేరు పెట్టగలరు.
3) 48-11/3-6/2 నుండి 48-11/3-6 వరకూ గల వీధికి "బయ్యారపు కమలమ్మ వీధి" అని పేరు పెట్టగలందులకు.
4) 48-11/8-7 నుండి 48-11/8-7C వరకూ గల వీధికి "మాదాసు నాగమణి వీధి" అని పేరు పెట్టవలందులకు కోరుచున్నాను.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

62/511- 59వ డివిజన్‌లో వర్షం నీటికి డ్రైన్లు పొంగి మురికి నీటితో ముంపునకు గురై ప్రజలు ఇబ్బందులుపడుచూ, ఇళ్ళలోనికి నీరు చేరుచున్న NSC బోస్ నగర్ (కండ్రిక కాలనీ) వంటి లోతట్టు ప్రాంతాలను మురుగునీటి ముంపు బారి నుండి నివారణ చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

63/512- నగరంలోని అన్ని డివిజన్‌లలో భూగర్భ డ్రైనేజీ పైపు లైన్లు నిర్మాణం పూర్తి చేయబడిన అన్ని ప్రాంతాలలో వెంటనే రోడ్లు త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

64/513- విజయవాడ నగరంలోని వివిధ డివిజన్‌ల ప్రజలు డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్, విష జ్వరాలకు గురి అయి తీవ్ర ఇబ్బందులను పడుచున్నారు. అంటు వ్యాధులతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురి అవుచున్నారు. విష జ్వరాల నివారణకు సత్వర చర్యలు చేపట్టి నగర ప్రజల్ని భయాందోళనల నుండి, మరణాల నుండి రక్షించుటకు చేపట్టాల్సిన చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

65/514- కృష్ణా నది కరకట్ట, బుడమేరు ప్రాంత నివాసులను అక్కడ నుండి తొలగించకుండా అక్కడే రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయాల్సిందిగా కోరుతూ కౌన్సిల్ తీర్మానం నెం.285, తేది: 26-10-2007ను అమలు జరపాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

66/515- నగరపాలక సంస్థలో ఉద్యోగ, కార్మిక, ఉపాధ్యాయ వర్గాలకు కేటాయించిన ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

67/516- సెక్టార్-8లోని U.G.D. పూర్తి అయిన ప్రాంతంలో వెంటనే రోడ్ల నిర్మాణం చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

68/517- 14వ డివిజన్‌లోని కృష్ణా నది పరివాహక ప్రాంతంలో నివసించే నివాసితులందరికీ డివిజన్‌లో వున్న ప్రభుత్వ మరియు VMC వారి స్థలములలో RAY ద్వారా G+3 ఇళ్ళ నిర్మాణం గావించి ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

69/518- 14వ డివిజన్‌లోని వీధులన్నియు ఏటవాలుగా ఉండటం వలన సైడు కాలువలలోని సిల్టు పుష్ కార్ట్‌ల ద్వారా పైకి తీసుకొనిరావడానికి డ్వాక్రా సిబ్బందికి చాలా కష్టంగా ఉన్నందున సిల్టు తొలగించి తరలించడానికి ట్రాక్టరును నెలలో వారం రోజులపాటు ఇచ్చే విధంగా తగు సూచనలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ నూకల నాగేశ్వర రావు, 39వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

70/519- 39వ డివిజన్ నందు చరిత్ర గల DSM ప్రాథమిక స్కూల్ నందు లోగడ 300 పైన పిల్లలు చదువుకొనుచున్నారు. ఈ రోజున చుట్టు ప్రక్కల నుండి కేవలం 30 మంది పిల్లలు వచ్చుచున్నారు. ఈ స్కూలును 27వ డివిజన్‌లోనికి మార్చినచో పేద పిల్లలు చదువుకొనుటకు ఉపయోగపడును. కావున 39వ డివిజన్‌లో వున్న స్కూలును 27వ డివిజన్‌లోనికి మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

71/520- పశ్చిమ పాత బస్తీ నందు మధ్య తరగతుల వారికి సరియైన కళ్యాణ మండపం లేదు. కనుక ఈ DSM స్కూలు నందు గల స్థలములో కళ్యాణ మండపం కట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

72/521- 49వ డివిజన్‌లో రాజరాజేశ్వరిపేటలో మృత్యు కుహరంగా ఉండి ప్రమాదాలకు నిలయమైన ర్యాంపును అభివృద్ధిచేసి ప్రమాదరహింగా చేసేందుకు వేగవంతమైన చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాను.

73/522- పాత రాజరాజేశ్వరీపేటలోని లోతట్టు ప్రాంతమైన మహంకాళి గుడి రోడ్డు చివరన వున్న చెరువు ప్రాంతాన్ని ముంపు నుంచి కాపాడేందుకు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించుచున్నాను.

74/523- నగరంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పాడైపోయిన రోడ్లను తక్షణమే యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించి తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాను.

అలాగే 49వ డివిజన్ రాజరాజేశ్వరీ పేటలో వర్షముల వలన పాడైపోయిన రోడ్లను తక్షణమే పునరుద్దరించవలసినదిగా కోరుచున్నాను.

శ్రీమతి పెన్మెత్స దుర్గాభవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

75/524- 53వ డివిజన్ పరిధిలోని రామకృష్ణాపురం, దేవినగర్, బుడమేరు మధ్య కట్ట ప్రాంతములలోని ప్రజానీకం అనారోగ్య పరిస్థితిలో వున్నప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలంటే తీవ్ర అసౌకర్యాన్ని, ఇబ్బందుల నెదుర్కొంటూ ఒక్కోసారి ప్రాథమిక వైద్యం కూడా అంటుబాటులో లేక ప్రాణాపాయం స్థితికి చేరుకొంటున్నారు. కనుక పై ఏరియాలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శాశ్వత "ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని" ఏర్పాటు చేయగలందులకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదన.

శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:-

76/525- 18వ డివిజన్‌లోని ఉడ్‌పేట 7వ అడ్డ రోడ్డుగా పిలువబడే ఈ క్రాస్ రోడ్డుకి ఇప్పటి వరకు ఏ పేరు లేనందున, ఈ వీధికి యస్.మిరియమ్మ వీధిగా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను.

ఉడ్‌పేట 7వ అడ్డ రోడ్డుగా పిలువబడే ఈ రోడ్డుకి డోర్ నెం.36-8-11 నుండి 36-1-25 వరకు గల చిన్న రోడ్డైన ఈ రోడ్డుకి ఇప్పటి వరకు ఎలాంటి పేరు లేనందున స్థానిక ప్రజల కోరిక మేరకు యస్.మిరియమ్మ గారి వీధిగా నామకరణము చేయవలసిందిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

77/526- 18వ డివిజన్‌లోని 7th Day చర్చి వీధి ఫస్ట్ క్రాస్ రోడ్డు అయినటువంటి ఈ చిన్న వీధికి కీ.శే. పరగటి వెంకట స్వామి వీధిగా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను.

ఉడ్‌పేట 7th Day చర్చి వీధి First Cross Road అయిన ఈ చిన్న రోడ్డుకి డోర్ నెం.36-1-17 నుండి 36-5-18 వరకు గల ఈ వీధికి స్థానిక ప్రజల కోరిక మేరకు ఉడ్‌పేట వ్యవస్థాపకులలో ఒకరైన కీ.శే. పరగటి వెంకట స్వామి గారి పేరును నామకరణము చేయవలసిందిగా కోరివున్నందున, స్థానిక ప్రజల కోరిక మేరకు ఈ వీధికి ఇప్పటి వరకూ ఏ పేరు లేనందున కీ.శే. పరగటి వెంకట స్వామి వీధిగా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

78/527- 18వ డివిజన్‌లోని ఉడ్‌పేట 8వ రోడ్డుగా పిలువబడే ఈ రోడ్డుకి ఇప్పటి వరకు ఎలాంటి పేరు లేనందున కీ.శే. యడ్ల సామ్యూల్ గారి వీధిగా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను.

ఉడ్‌పేట 8వ రోడ్డుగా పిలువబడే ఈ రోడ్డు డోర్ నెం.38-8-17 నుండి 36-1-20 వరకు గల రోడ్డుకి కీ.శే. యడ్ల సామ్యూల్ గారి వీధి గా నామకరణము చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరినందున ఈ వీధికి ఉడ్‌పేట వ్యవస్థాపకులలో ఒకరైనటువంటి కామ్రేడ్ కార్మిక నాయకుడు యడ్ల సామ్యూల్ వీధిగా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను. ఈ వీధికి ఇప్పటి వరకు ఏ పేరు లేనందున కామ్రేడ్ యడ్ల సామ్యూల్ గారి వీధి గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

79/528- 18వ డివిజన్‌లోని బాడవపేట పెళ్ళూరి అప్పారావు వీధిలో First Cross Road అయినటువంటి ఈ వీధికి ఏ పేరు లేనందున మాజీ కౌన్సిలర్ కీ.శే.కామ్రేడ్ యల్లాటి ఆంజనేయులు గారి వీధిగా నామకరణము చేయవలసిందిగా కోరుచున్నాను.

కామ్రేడ్ మాజీ కౌన్సిలర్ అయినటువంటి కీ.శే. యల్లాటి ఆంజనేయులు గారు గతములో ఈ డివిజన్‌లోనే గెలిచియున్నారు. శ్రీ ఆంజనేయులు గారు ఎంతో సేవ చేసియున్నారు. కనుక డోర్ నెం.37-3-10 నుండి 37-8-12 వరకు మరియు డోర్ నెం.37-3-1 నుండి 37-7-28 వరకు గల వీధికి మాజీ కౌన్సిలర్ అయినటువంటి కీ.శే. యల్లాటి ఆంజనేయులు గారి వీధిగా నామకరణము చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

80/529- 18వ డివిజన్‌లోని నెహ్రూనగర్ - బాడవపేట మధ్య రోడ్డుగా పిలువబడే ఈ రోడ్డుకి ఇప్పటి వరకు ఎలాంటి పేరు లేనందున ఈ రోడ్డుకి సిరిపురపు వారి వీధిగా నామకరణము చేయవలసిందిగా కోరుచున్నాను.

బాడవపేట - నెహ్రూనగర్‌ల మధ్య రోడ్డుగా పిలువబడే ఈ రోడ్డుకి ఈ ప్రాంతాలు ఏర్పడిన దగ్గర నుండి ఈ వీధికి ఏ పేరు లేనందున, ఈ డోర్ నెం.37-4-41 నుండి 36-5-16 వరకు గల వీధికి సిరిపురపు వారి వీధిగా నామకరణము చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.
నకలు:- స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

## ది.17-09-2010 శుక్రవారము ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశమునకు కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

81/530- భారత ప్రభుత్వము వారు దేశము నందలి పలు పట్టణములను మురికివాడల రహిత నగరములుగా అభివృద్ధిపరచుటకుగాను రాజీవ్ ఆవాస్ యోజన (RAY) పథకమును ప్రవేశ పెట్టియున్నారు. సదరు పథకమును విజయవాడ నగరమునందు అమలుపరచుటకుగాను ప్రాధమికముగా రూ.2223 కోట్ల అంచనాలతో మురికివాడల రహిత నగర యాక్షన్ ప్లాను (SFCPOA) తయారు చేయడమైనది. నగరములోని మురికివాడల యందు మౌళిక మరియు సాంఘిక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధిపరచుట మరియు ఇండ్ల నిర్మాణము చేపట్టుట ఈ పథకమునందలి ముఖ్యాంశములు.

ఈ పథకమునకు ప్రభుత్వము వారి గైడ్‌లైన్స్ ప్రకారము 50% నిధులు కేంద్ర ప్రభుత్వము నుండి మరియు 20% నిధులు రాష్ట్ర ప్రభుత్వము నుండి గ్రాంటుగా పొందుచూ మౌళిక మరియు సాంఘిక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద 30% కార్పోరేషన్ మరియు ఇండ్ల నిర్మాణము మీద 30% లబ్ధిదారుడు భరించవలెను. ఈ పథకము కొరకై మురికివాడల రహిత నగర అభివృద్ధి ప్రణాళిక (SFCDP) మరియు విపులమైన ప్రణాళికా నివేదిక (DPR) లు తయారు చేయవలసి యున్నవి. ఈ పథకము క్రింద విజయవాడ నగరము నందు గుర్తించబడిన 109 మురికివాడలనందు అభివృద్ధి కార్యక్రమములను దశల వారీగా ఐదు సంవత్సరములలో పూర్తి చేయవలసియున్నవి. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వముల వారి ఆర్థిక సహాయము పొందుటకు ఈ దిగువ పేర్కొనబడిన అంశములను కౌన్సిల్ ఆమోదము తెలుపవలసియున్నది.

1. కేంద్ర ప్రభుత్వము వారి సుచనల మేరకు ప్రాధమికముగా తయారు చేయబడిన మురికివాడల రహిత నగర యాక్షన్ ప్లాను రూ.2223 కోట్లకు ఆమోదము తెలుపుట.
2. ఈ పథకము క్రింద విజయవాడ నగరమునందు గుర్తించబడిన 109 మురికివాడలను ఐదు దశలుగా చేపట్టుటకు ఆమోదము తెలుపుట.
3. మురికివాడల యందు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పనకై అగు ఖర్చు నందు 30% కార్పోరేషన్ భరించుటకు ఆమోదము తెలుపుట.

పై విషయములు ఆమోదించు విషయములో తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (ఆర్.సి.నెం.143155/2010).

82/531- కేంద్ర ప్రభుత్వం జవహర్ లాల్ నెహ్రూ అర్బన్ రెన్యువల్ మిషన్ (JNNURM) పథకము ద్వారా విజయవాడ నగరములో మౌళిక సదుపాయములు మెరుగుపరుచుటకు 20 ప్రాజెక్టుల కొరకు రూ.1422.69 కోట్లు మంజూరు చేయడమైనది. ఈ పథకము యొక్క గైడ్‌లైన్స్ ప్రకారము 50 శాతము నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు రాష్ట్ర ప్రభుత్వ ఋణ సహాయము ద్వారా మరియు 30 శాతము నిధులు నగరపాలక సంస్థ భరించవలసియున్నది. కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.58/63 ది.08-03-2006 నందు నగరపాలక సంస్థకు నిధులను సమకూర్చుకొనుటకు ఫైనాన్స్ సంస్థలను సంప్రదించి ఆ విషయమును ఆమోదించుటకు తగు ప్రతిపాదనలను కౌన్సిలు వారి ముందుంచ వలసినదిగా తీర్మానించియున్నారు. తదుపరి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములు విడుదల చేయు నిధులలో 20 శాతము (BRTS కు 40 శాతము) BSUP కు 10 శాతము నిధులను రివాల్వింగ్ ఫండ్‌గా మార్పు చేసియున్నారు. నగర పాలక సంస్థ భరించు 30 శాతము నిధుల కొరకు HUDCO వారిని సంప్రదించగా వారు నగర పాలక సంస్థకు రూ.100.00 కోట్లు ఋణమును 8.75 శాతము వడ్డీతో మంజూరు చేయుటకు వారి లేఖ నెం.HUDCO / HRO / VJMC / 19807 / 2010, ది.21.04.2010లో ఆమోదం తెలిపియున్నారు. HUDCO వారి నుండి ఋణము తీసుకొనుటకు కౌన్సిల్ వారు తీర్మానము నెం.277, తేది.2-7-2010లో ఆమోదించినారు. ఋణము పొందుటకు అనుమతి కొరకు ప్రభుత్వము వారికి పంపడమైనది.

ఈ పథకము అమలు చేయుటకు కార్పొరేషను వారి వాటా క్రింద రూ.334.00 కోట్లు సమకూర్చుకొనవలసియున్నది. ఇప్పటి వరకు నగరపాలక సంస్థ నిధుల నుండి షుమారుగా రూ.117.00 కోట్లు ఖర్చు చేయడమైనది. మిగిలిన నిధులు రూ.217.00 కోట్లు మరియు పెరిగిన అంచనాల ప్రకారము అగు వ్యయము షుమారుగా రూ.250.00 కోట్లు ఇతర ఫైనాన్స్ సంస్థల నుండి సేకరించవలసియున్నది. కనుక తదుపరి అదనపు ఋణము కొరకు Union Bank of India, Corporation Bank విజయవాడ వారిని మరియు IL&FS వారిని సంప్రదించగా, Union Bank of India వారు రూ.100.00 కోట్లు వరకు ఋణమును మంజూరు చేయుటకు మౌకికముగా ఆమోదము తెలిపియున్నారు మరియు Corporation Bank వారి లేఖ నెం.VJA/TL(U)/2010, తేది.6-9-2010లో ఋణమును 10సం. వరకు టర్మ్ లోన్‌గా ఇచ్చుటకు ఆమోదము తెలిపిన్నారు. ఈ టర్మ్ లోను యొక్క వడ్డీ సం.మునకు 9.50 శాతము (తనఖా లేకుండా). ఈ వడ్డీ ప్రతి సంవత్సరము సవరించుటకు అవకాశము కలదు. కార్పోరేషన్‌కు కావలసిన ఋణమును కార్పోరేషను ఆస్తుల తనఖా ద్వారా తీసుకొనుటకు సంప్రదింపులు జరుగుచున్నవి. ఈ వడ్డీ శాతము HUDCO వారి రేటు కంటే తక్కువ ఉన్నచో వారి నుండి ఋణము తీసుకొనుటకు కౌన్సిలు ఆమోదము తెలుపవలసియున్నది.

IL&FS (PMDO) వారు వారి లేఖ తేది.26-08-2010 నందు రూ.257.241కోట్లు ఋణము ఇచ్చుటకు ఈ క్రింద పేర్కోనబడిన షరతులలో ఆమోదము తెలిపినారు.

1. 10-UIG ప్రాజెక్టులకు ఋణము ఇచ్చుటకు ఆమోదము తెలిపినారు.
2. IL&FS (PMDO), బ్యాంకు మరియు VMC వారు కలసి త్రైపాక్షిక బ్యాంకు అకౌంటు తెరవవలెను. (TRA).
3. ఋణముపై వడ్డీ 10.63 శాతము చొ.న వసూలు చేయబడును. Base రేటు 10 శాతము (స్టేట్ బ్యాంక్ బేస్ రేటు ప్రకారము) మూడు సం. ల తరువాత వడ్డీ రేటు మార్చబడును.
4. ప్రాజెక్టుకు సంబంధించిన రెవిన్యు ఆదాయము, డిపాజిట్లు, యితర) ఆదాయములు TRA అకౌంటు నందు ఉంచవలయును. మరియు కనీసము 2 'EQI' (Equal Quarterly installments) వాయిదాలకు సరిపోయినంత సొమ్మును ఎల్లప్పుడు ఋణము తీరు వరకు TRA అకౌంటు నందు ఉంచవలయును.
5. ఈ ఋణము పోందుటకు రాష్ట్ర ప్రభుత్వము యొక్క ఆమోదమును నగరపాలక సంస్థ పొందవలసియున్నది.
6. ప్రాజెక్టుల ద్వారా ఏర్పాటు అగు ఆస్తులను ఇన్సూరెన్స్ చేయవలెను.
7. వ్రాత పూర్వక అనుమతి లేనిదే యితర ఫైనాన్సు సంస్థల నుండి ఏ విధమైన ఋణములు పొందరాదు.
8. నీటి చార్జీలు, భూగర్భ డ్రైనేజీ చార్జీలు సవరించుటకు కౌన్సిలు వారు ఆమోదము తెలుపవలసియున్నది మరియు O & M చార్జీలు అనుగుణముగా నీటి చార్జీలు, భూగర్భ డ్రైనేజీ చార్జీలు సవరించవలయును.
9. ప్రాజెక్టులు పూర్తి చేయుటకు పెరిగిన అదనపు ప్రాజెక్టు వ్యయమును VMC వారు భరించవలయును.

ఈ విషయముపై తగు చర్యకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (Rc.10196/JNNURM/06)

83/532- మానస ఛారిటబుల్ ట్రస్ట్, ఛైర్మన్: శ్రీ జి.వి.నంద కిషోర్ గారు మున్సిపల్ కార్పోరేషన్ స్కూల్సు నందు విద్యార్థులకు డెస్కటాప్ బెంచీలు, లాంగ్ నోట్సులు మరియు స్టడీ మెటీరియల్స్‌ను ట్రస్ట్ తరపున పంపిణీ చేసినామనియు, PSM గర్ల్స్ హైస్కూలులోని E-Learning Centre కు 30 కంప్యూటర్‌లు, 3 స్ప్లిట్ ఏ.సి.లు, 1 ఎల్.సి.డి. ప్రొజెక్టరు మరియు 9 లక్షల ఖరీదైన ఫర్నిచరును ఏర్పాటు చేసినామనియు, E-Learning School కు మానస E-Learning Centre గా నామకరణము చేయవలసినదిగా కోరినారు.

కావున P.S.M. గర్ల్స్ హైస్కూలు Vja-1 నందు గల E Learning Centre కు "మానస- విజయవాడ నగరపాలక సంస్థ ఇ-లెర్నింగ్ సెంటర్" గా పేరు నమోదు చేయుటకు వ్రాసిన ఆఫీసు సూచనను చదవటమైనది. (Rc.K2-290005 / 2007)

84/533- ప్రభుత్వము వారి జి.ఓ.ఆర్.టి. నెం. 1571, ది.19-11-08 నందు గల ఉత్తర్వుల మేరకు శ్రీ యం.ఎస్.స్వామినాయుడు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు గారిని భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ స్పాన్సరు చేయబడిన పబ్లిక్ హెల్త్ / ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ 2 సంవత్సరముల పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు (2008-10) చేయుటకు అనుమతించుచూ, సదరు కాలమునకు సంబంధించి అతని జీత భత్యములు స్టడీ టూర్కు అగు ఖర్చు రూ.6,20,000/- మంజూరు చేయుచూ మరియు సదరు కాలమునకు డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పోస్టు ఖాళీగా ఉంచుచూ కౌన్సిలు వారు అనుమతించిన తీర్మానము నెం.8, ది.27-06-09ను చదవడమైనది.

శ్రీ యం.ఎస్.స్వామినాయుడు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు గారు వారి కోర్సును పూర్తి చేసికొని ది.24-06-10న విజయవాడ నగరపాలక సంస్థ నందు విధులలో జాయిన్ అయ్యియున్నారు. శ్రీ యం.ఎస్. స్వామినాయుడు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు గార్కి ది.19-07-08 నుండి 23-06-10 వరకు రూ.6,93,218/- లను జీత భత్యముల క్రింద చెల్లించడమైనది. మరియు పై కాలమునకు ఇంక్రిమెంటులు మరియు పెరిగిన జీత భత్యములకు గాను రూ.50,778/- చెల్లించవలసియున్నది. శ్రీ యం.ఎస్.స్వామినాయుడు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు గారు పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సు కాలమునకు మొత్తము ఖర్చు రూ.7,43,996/-లు అగుచున్నందున కౌన్సిలు వారు మంజూరు చేసిన జీతభత్యములు రూ.6,20,000/-లకు అధనముగా అయిన ఖర్చు రూ.1,23,996/-లు మంజూరు చేయుటకు గాను కౌన్సిలు వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి. సి4-130437/08)

85/534- భారతదేశములోని అన్ని రాష్ట్రములలో గల వీధి వ్యాపారుల సంక్షేమము మరియు జీవనోపాధి కొరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశములననుసరించి రాష్ట్ర ప్రభుత్వము "ఆంధ్రప్రదేశ్ స్ట్రీట్ వెండర్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ లైవ్‌లీ హుడ్ అండ్ రెగ్యులైజేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండింగ్) బిల్లు-2010" ను ఆంధ్ర రాష్ట్ర విధాన సభలో ప్రవేశపెట్టుటకుగాను అందలి అంశములు నియమ నిబంధనలు మరియు చేపట్టవలసిన చట్టపరమైన చర్యలను పొందుపరచుచూ ముసాయిధా బిల్లును తయారుచేసి అందుపై చేపట్టదగిన సూచనలను తెలియజేయవలసినదిగా కోరడమైనది.

వీధి వ్యాపారుల జాతీయ విధానమును అమలు చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కొరకు కోరటమైనది. మరియు సదరు బిల్లు నకలు కౌన్సిల్ వారి పరిశీలనార్థం జతపరచుచూ అమలుకు చేపట్టవలసిన తగు సుచనలను ప్రభుత్వం వారికి పంపు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది. (ఆర్.సి.యు2-149351/2010).

86/535- జి.ఓ.నెం.94, తేది: 1-7-2003 నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ప్రతి సంవత్సరం జూన్ మాసం నుండి అమలులోనికి వచ్చు విధముగా స్టాండర్డ్ షెడ్యూలు ఆఫ్ రేట్స్ నిర్ణయించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసి యున్నారు. అందుపై బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్సు వారు ది.29-5-2010 & 22-6-2010న సమావేశమై 2010-11 సంవత్సరమునకు కావలసిన కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను అన్ని ఇంజనీరింగ్ డిపార్టుమెంటులకు వర్తించు విధముగా నిర్ణయించినారు. బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్సు వారు ప్రొసీడింగ్స్ నెం.ENC/IW/P&M/EE3/DEE-10/AE/13305/2010/Vol.-30, తేది: 16-7-2010 నందు 2010-11 సంవత్సరమునకు సంబంధించిన రేట్లు అన్ని ప్రభుత్వ కార్యాలయములకు విడుదల చేసినారు.

2010-11 సంవత్సరమునకు కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను కౌన్సిల్ వారి ముందుంచుచూ సదరు రేట్లను విజయవాడ నగరపాలక సంస్థ తయారు చేయు అంచనాలలో అమలు పరచుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.ఇ6-25295/02).

87/536 - విజయవాడ నగరపాలక సంస్థ నందు సోషల్ వర్కరుగా పనిచేయుచున్న, శ్రీమతి పి.సలోమి తన అర్జీలో తాను చేసిన చిన్న తప్పునకు తనకు ఐదు వార్షిక ఇంక్రిమెంట్లు శాశ్వత ప్రాతిపదికన నిలుపుదల చేసినారని దాని వలన శాశ్వతముగా ఐదు ఇంక్రిమెంట్లు కోల్పోవుచున్నానని తనకు విధించిన శిక్షను మానవతా ధృక్పధముతో రద్దు పరచవలసినదిగా సెక్షను 141 హెచ్.యం.సి.యాక్టు క్రింద కౌన్సిలు వారిని కోరినారు.

24వ డివిజను నందు సోషల్ వర్కరుగా పనిచేయుచున్న శ్రీమతి పి.సలోమి గారు శ్రీ సాయి లక్ష్మి మహిళా పొదుపు సంఘం మరియు శ్రీశైల భ్రమరాంబ మహిళా పొదుపు సంఘ రివాల్వింగ్‌ఫండు మంజూరు చేయు విషయములో నిర్లక్ష్యముగా వ్యవహరించినందులకు గాను, శ్రీమతి పి.సలోమి, సోషల్ వర్కరుగారికి ఎ.పి.సి.సి.ఎ.రూల్సు 1991 ప్రకారము రెండు వార్షిక ఇంక్రిమెంట్లు శాశ్వత ప్రతిపాదికన రద్దుచేయుచూ Rc.N1-16608/2002, ది.09-01-2004న ఉత్తర్వులు జారీచేయడమైనది. మరియు సదరు డివిజను నందు మహిళా పొదుపు సంఘాల రివాల్వింగ్‌ఫండులోగల నిధులను దుర్వినియోగపరచినందుకు గాను శ్రీమతి పి.సలోమి, సోషల్ వర్కరుగారికి ఎ.పి.సి.సి.ఎ.రూల్సు 1991 ప్రకారము మూడు వార్షిక ఇంక్రిమెంట్లు శాశ్వత ప్రతిపాదికన రద్దుచేయుచూ Rc.N1-22309/2002, ది.21-05-2004న ఉత్తర్వులు జారీచేయడమైనది.

మహిళా పొదుపు సంఘాల రివాల్వింగ్‌ఫండులోగల నిధుల దుర్వినియోగము మరియు మంజూరు చేయుటలో శ్రీమతి పి.సలోమి, సోషల్ వర్కరు విధులలో కనబర్చిన నిర్లక్ష్యము, బాధ్యతారాహిత్యముగా కనిపించుచున్నది. విధి నిర్వహణలో నిర్లక్ష్యముగా వ్యవహరించినప్పటికి ఆమెకు విధించిన శిక్ష స్వల్పమైనది. దీనిని తగ్గించనవసరము లేదు.

ఆంధ్రప్రదేశ్ సి.సి.ఎ.రూల్సు 1991 ప్రకారము, ఆఫీసు వారు విధించిన(ఐదు సంవత్సరముల వార్షిక ఇంక్రిమెంటులను శాశ్వత పద్ధతి పై నిలుపుదల) శిక్ష పై సకాలములో అప్పీలు పెట్టుకోనప్పటికీ ఎ.పి.సి.సి.ఎ.రూలు 35 మరియు 43 ప్రకారము శ్రీమతి పి.సలోమి, సోషల్ వర్కరువారికి విధించిన శిక్షను రద్దుపరచు విషయములో తగు నిర్ణయము తీసుకొనుటకుగాను వ్రాసిన ప్రియాంబులు కౌన్సిలు వారి ముందుంచడమైనది.
**(సి24-149498/2010)**

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

88/537- నగరంలో పశ్చిమ నియోజక వర్గంలోని రోడ్డు మరియు కొండ ప్రాంతములలోని మెట్ల మార్గములు అన్నియు అధ్వాన్న స్థితలో ఉన్నందున వెంటనే రోడ్డు మరియు మెట్ల మార్గములన్నింటికి ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా మరియు ప్రమాదాలకు గురి కాకుండా సత్వరమే తగు చర్యలు తీసుకొని వెంటనే మరమత్తులు చేయలని ప్రతిపాదించుచున్నాను.

89/538-నగరంలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ మరియు ఇతర వైరస్ జ్వరాల బారిన పడి నగర ప్రజలు ప్రాణాలు కోల్పోవుట మరియు తీవ్ర అస్వస్థతకు గురి అవటం జరుగుతున్న తరుణంలో దోమల నిర్మూలనకు ఆధునిక పద్దతులు అవలంభించాలని మరియు రాబోయే కాలంలో బడ్జెట్‌లో నిధులు ఎక్కువ మొత్తంలో కేటాయించి నగర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటకు తగు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

90/539-భవిష్యత్ తరాల నీటి అవసరాల దృష్ట్యా నగరంలో ప్రతి రెసిడెన్షియల్ మరియు కమర్షియల్ బిల్డింగ్ ప్లాన్స్ మంజూరు చేసేటపుడు వారు తప్పనిసరిగా వర్షపు నీటి ఇంకుడు గుంటలు (Rain water Harvest scheme) ఏర్పాటు చేసే విధంగా చేయుటకు కార్పోరేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మీసాల రాజేశ్వరరావు, 48వ డివిజన్ కార్పోరేటర్ ప్రతిపాదనలు:-

91/540- పెజ్జోని పేట వంగర సుందరరావు వీధి అడ్డము -

1) 17-23-1 నుండి 17-23-7 ఆశోధి చిన్నయ్య వీధి
2) 17-23-8 నుండి 17-23-11 క్రొత్తపల్లి జోసఫ్ వీధి
3) 17-23-12 నుండి 17-23-18D పిల్లి వజ్రమ్మ వీధి

డేవిడ్ వీధి చివర -

1) 17-4-54 నుండి 17-4-56 యం.యస్ రావు వీధి
2) 17-4-58/2 నుండి 17-4-57/4 మద్దాలవారి వీధి
3) 17-17-1 నుండి 17-19/2-5 వోలిమెట్ల వారి వీధి

ఖుద్దూస్ నగర్ -

1) 18-7-4 నుండి 18-7-4/7 వేములవాడ పద్మనాభము వీధి
2) 18-7-10/4 నుండి 18-7-10/9 మంచాల రాజయ్య వీధి
3) 18-7-1 నుండి 18-7-10 షేక్ అబ్దుల్ రహిమ్ వీధి
4) 18-7-11 నుండి 18-7-13 ధనాల చిన్నరామస్వామి వీధి
5) 18-7-13/8 నుండి 18-7-13/14 తోకల అంజయ్య వీధి
6) 18-7-19/32 నుండి 18-7-30 గనిమ్మ వీధి
7) 18-7-26 నుండి 18-7-30 గున్నకొండయ్య వీధి
8) 18-7-31 నుండి 18-7-33 పంచర్ల కోటయ్య వీధి
9) 18-7-34 నుండి 18-7-42 మునగాడ వారి వీధి
10) 18-7-43 నుండి 18-7-50 కందుల జాన్ వీధి

శ్రీ ముసునూరు సుబ్బారావు, 2వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:

92/541- 2వ డివిజన్ N.T.R కాలనీలో N.T.R మరియు వెటర్నరీ కాలనీ నివాసితులందరూ విరాళాలు సేకరించి కౌన్సిల్ వారి అనుమతి పొంది మలినేని నాగేశ్వరరావు గారి పేరుతో లైబ్రరీ హాలు నిర్మించుకున్నారు. ఇప్పుడు రెండు కాలనీలలోని మహిళలందరూ కలసి విరాళాలు సేకరించి సదరు నిర్మాణంపైన మహిళా ధ్యాన మందిరాన్ని నిర్మించుకోవాలని కౌన్సిల్ వారి అనుమతిని కోరుచున్నారు.

సదరు నిర్మాణం వలన నగరపాలక సంస్థకు ఏ విధమయిన ఆర్ధిక భారం లేనందున అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, 18వ వార్డు మెంబర్ గారు మరియు డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:-

93/542- 18వ డివిజన్‌లోని బాడవపేట 1వ అడ్డ రోడ్డుగా పిలువబడే ఈ వీధికి ఇప్పటి వరకు ఎలాంటి పేరు లేనందున, ఈ వీధికి కీ.శే. కోడె వెంకటేశ్వర రావు వీధిగా నామకరణము చేయవలసిందిగా కోరుచున్నాను.

బాడవపేటలోని ఈ వీధిలో నివసించుచున్న కోడె వెంకటేశ్వర రావు గారు విజయవాడ మున్సిపల్ స్కూల్‌లో టీచర్ పనిచేసి, ఈ ప్రాంతములో పేద ప్రజల పిల్లలందరికీ విద్యాబుద్ధులు నేర్పించుటలో ఎంతో కృషి చేసియున్నారు. కనుక ఇప్పటి వరకు ఈ వీధికి ఏ పేరు లేనందున ఈ డోర్ నెం.37-4-31 నుండి 37-1-11 వరకు గల ఈ వీధికి కీ.శే.లు మాష్టారు కోడె వెంకటేశ్వర రావు వీధిగా నామకరణము చేయవలసిందిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

94/543- 18వ డివిజన్‌లోని గిరిపురం పంది యేసుబు వీధిలోని 1వ క్రాస్ రోడ్డు అయినటువంటి ఈ వీధికి ఇప్పటి వరకు ఎలాంటి పేరు లేనందున, మాజీ సైనికుడు (Ex-Serviceman) అయినటువంటి కీ.శే. బద్దేటి గురవయ్య గారి పేరును ఈ వీధికి పెట్టవలసినదిగా కోరుచున్నాను.

ఈ వీధిలో నివాసితులైన మాజీ సైనికుడు గిరిపురం వ్యవస్థాపకులలో ఒకరైన బద్దేటి గురవయ్య గారి పేరును ఈ డోర్ నెం.35-2-29 నుండి 35-6-13 వరకు ఈ వీధికి కీ.శే.లు బద్దేటి గురవయ్య గారి పేరును పెట్టవలసిందిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

95/544- 18వ డివిజన్‌లోని న్యూ గిరిపురం, కొడాలి ఇశ్రాయేలు వీధిలో గల ఫస్ట్ క్రాస్ రోడ్డుకి ఇప్పటి వరకు ఎలాంటి పేరు లేనందున, స్థానిక ప్రజల కోరిక మేరకు కీ.శే. కొమ్ము కొండయ్య గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ వీధి ఈ డోర్ నెం. నుండి 35-5-1 నుండి 35-2-13 వరకు గల ఈ వీధికి ఇప్పటి వరకు ఏ పేరు లేనందున స్థానిక ప్రజల వినతి మేరకు కీ.శే. కొమ్ము కొండయ్య వీధిగా నామకరణం చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

96/545- 18వ డివిజన్‌లోని నెహ్రూనగర్ కొత్త పాకలులో గల వీధిలో డోర్ నెం.36-8-46/17 నుండి 36-8-46/10 వరకు గల ఈ వీధికి ఇప్పటి వరకు ఏ పేరు లేనందున స్థానిక ప్రజల కోరిక మేరకు ఆ ప్రాంత నాయకుడైనటువంటి కీ.శే. కాకి ఏసుపాదం గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

97/546- 18వ డివిజన్‌లోని నెహ్రూనగర్ కొత్త పాకలులో గల వీధి డోర్ నెం.36-8-44/37 నుండి 36-8-44/44 వరకు గల ఈ వీధికి ఇప్పటి వరకు ఏ పేరు లేనందున స్థానిక పెద్దలైన రె. కొడాలి ఏలియా గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా స్థానిక ప్రజల వినతి మేరకు ఈ వీధికి ఇప్పటి వరకు ఏ పేరు లేనందున గౌ. శ్రీ కొడాలి ఏలియా గారి వీధిగా నామకరణం చేయమని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

98/547- 18వ డివిజన్‌లోని బాడవపేట First Cross Road గా పిలువబడే ఈ వీధి డోర్ నెం.37-6-19 నుండి 37-4-37 వరకు గల ఈ వీధికి ఇప్పటి వరకు ఎలాంటి పేరు లేనందున, ఈ వీధి పెద్దలు, ప్రజల కోరిక మేరకు బాడవపేట వ్యవస్థాపకులలో ఒకరైనటువంటి కీ.శే. లూథర్‌పాల్ గారి వీధిగా నామకరణము చేయవలసిందిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

99/548- 18వ డివిజన్‌లోని నెహ్రూనగర్ బుద్దాల కాంతయ్య వీధిలో First Corss Road గా పిలువబడే ఈ వీధికి ఇప్పటి వరకు ఏ పేరు లేనందున ఈ క్రాస్ రోడ్డు వీధికి డోర్ నెం.36-8-44/10 నుండి 36-8-44/16 వరకు గల ఈ వీధికి స్థానిక పెద్దలు, నెహ్రూనగర్ వ్యవస్థాపకులలో ఒకరైనటువంటి కీ.శే. మట్టా పీటర్స్ ఎలిషా గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా స్థానిక స్థానిక ప్రజల కోరిక మేరకు ఈ వీధికి కీ.శే. మట్టా పీటర్స్ ఎలిషా వీధిగా నామకరణం చేయమని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

100/549- 18వ డివిజన్‌లోని శాంతినగర్ 2nd Cross Road గా పిలువబడే ఈ రోడ్డుకు ఇప్పటి వరకు ఏ పేరు లేనందున స్థానిక ప్రజల వినతి పత్రము మేరకు శాంతినగర్ వ్యవస్థాపకులలో ఒకరైన కీ.శే. బొబ్బా ఈశ్వర రావు వీధిగా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

శాంతినగర్ 2nd Cross Road గా పిలువబడే ఈ వీధి డోర్ నెం.36-12-1 నుండి 36-12-15 వరకు గల ఈ వీధికి గౌరవనీయులు కీ.శే. బొబ్బా ఈశ్వర రావు వీధిగా నామకరణం చేయమని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

101/550- 18వ డివిజన్‌లోని నెహ్రూనగర్‌లో గల డోర్ నెం.36-7-15 నుండి 36-9-1/1 వరకు గల ఈ రోడ్డుకు ఇప్పటి వరకు ఏ పేరు లేనందున, ఈ వీధికి నెహ్రూనగర్ వ్యవస్థాపకులలో ఒకరైనటువంటి కీ.శే. డొక్కా జక్రయ్య వీధిగా నామకరణం చేయమని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

102/551- 18వ డివిజన్‌లోని నెహ్రూనగర్‌లో గల ఈ వీధిలో డోర్ నెం.36-9-2 నుండి 36-9-17 వరకు గల ఈ వీధికి డా.బాబా సాహేబ్ B.R. అంబేద్కర్ వీధిగా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ వీధికి స్థానిక ప్రజల వినతి మేరకు ఈ వీధికి గౌరవనీయులు భారత రత్న డా. బాబా సాహేబ్ వీధిగా నామకరణం చేయమని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

103/552- 18వ డివిజన్‌లోని ఉడ్‌పేట, లక్ష్మీపురంలో గల First Cross Road, dead end రోడ్డు అయిన ఈ రోడ్డు డోర్ నెం.40-1-32 నుండి 40-1-30 వరకు గల ఈ చిన్న రోడ్డుకు ఇప్పటి వరకు ఏ పేరు లేనందున, ఆ వీధి ప్రజల వినతి మేరకు ఈ వీధికి స్థానిక పెద్దలు, గౌ.శ్రీ మల్లెల పరమేశ్వరరావు వీధిగా నామకరణం చేయమని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ జి. కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>

104/553- ఊర్మిళా నగర్‌లోని నగరపాలక సంస్థ పార్కునకు మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ గుజ్జల యల్లమందారెడ్డి గారి పేరు పెట్టవలసినదిగా స్థానికులు కోరుతున్నారు. కావున ఈ పార్కునకు శ్రీ గుజ్జల యల్లమందారెడ్డి నగరపాలక సంస్థ ఉద్యానవనంగా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

105/554- నగరంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన వీధి కుక్కల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

106/555- లేబరు కాలనీలోని రెండు ప్రధానమైన రోడ్లలో మసీదు వున్న రోడ్డునకు - ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ గారి వీధిగాను, ఉప్పలపాటి రామచంద్రరాజు స్కూల్ వున్న ప్రధానమైన రోడ్డునకు - మాజీ శాసన సభ్యులు శ్రీ వోతిన చిన్నా గార్ల పేర్లు పెట్టవలసినదిగా స్థానికులు కోరియున్నారు. కావున ఈ రెండు రోడ్లకు శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ వీధిగాను, శ్రీ వోతిన చిన్నా వీధిగాను నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

107/556- విధ్యాధరపురం లేబర్ కాలనీలో నిర్మాణం చేస్తున్న కళ్యాణ మండపంనకు కార్మిక నాయకులు శ్రీ కొరగంజి శేఖర్ బాబు గారి పేరున "కొరగంజి శేఖర్ బాబు నగరపాలక సంస్థ కళ్యాణమండపం"గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

108/557- జి.ఓ.ఎం.ఎస్.నెం.973ను ఉపసంహరించుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

109/558- ఏకలవ్య నగర్, నులకపేట రెడ్డికాలనీ, కనకదుర్గ వారధి (బ్రహ్మం గారి గుడి వెనుక భాగం) ప్రాంతాలలో ఇళ్ళకు డోర్ నెంబర్స్ సక్రమంగా లేనందున ఒకే డోర్ నెంబర్ అనేక ఇళ్ళకు వేయటంతో ఇబ్బందులు వస్తున్నాయి. కావున ఈ ప్రాంతాలలోని ఇళ్ళను సర్వే చేసి ప్రతి ఇంటికి డోర్ నెంబరును కేటాయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, 18వ వార్డు మెంబర్ గారు మరియు డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-

110/559- స్థానిక 49వ డివిజన్‌లోని పాత రాజరాజేశ్వరీపేట 35 చ.గ ల ప్లాట్ల సముదాయముల సెంటర్ నందు మెయిన్ రోడ్డు బస్ షెల్టర్‌కు ప్రక్కన సైడు డ్రైన్‌కు ఆనుకొని ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్థానిక 49వ డివిజన్ ప్రజల అభ్యర్థనల మేరకు దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము పెట్టుటకు అనుమతించవలసినదిగా కోరుచున్నాను. స్థానికుల నుండి వినతి పత్రములు వచ్చినందున వై.ఎస్.ఆర్. గారి విగ్రహము పెట్టుటకు కౌన్సిల్ ముందు వుంచుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

111/560- విజయవాడ నగర అభివృద్ధి కొరకు తన వంతు నిజాయితీగా, నిస్వార్ధంగా పనిచేసిన ప్రముఖ మైనారిటీ నాయకులు మరియు మాజీ కార్పోరేటర్ అయిన మహమ్మద్ నూరుల్లా గారి పేరును 38వ డివిజనులో గులాం మొహిద్దీన్ రోడ్డులో ఉన్న షాదీఖానాకు "మహమ్మద్ నూరుల్లా షాదిఖానా"గా నామకరణము చేయవలసినదిగాను, షాదీఖానా గ్రౌండ్ ఫ్లోర్ నందు గల హాలుకు మాజీ నగరపాలక సంస్థ కో-ఆప్షన్ మెంబర్ అయిన "షేక్ ఖాజా మొహిద్దీన్ హాల్" గాను మరియు నూతనముగా నిర్మింపబడిన మొదటి అంతస్థు హాలుకు ప్రముఖ సంఘ సేవకులు, ప్రముఖ డ్రై ఫిష్ వ్యాపారి అయిన "షేక్ మస్తాన్ సేఠ్ సాహెబ్ హాలు"గాను నామకరణం చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

112/561- నగరంలో డ్వాక్వా గ్రూపులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి గత రెండు సంవత్సరాలుగా రావలసిన పావలా వడ్డీ తాలూకు మొత్తమును బ్యాంకులకు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

113/562- 14వ డివిజనులోని డో.నెం.61-25/1గా మరియు సాయిబాల విద్యాలయం ఉన్నటువంటి వీధికి ఆ వీధిలోని ప్రజల అభ్యర్దన మేరకు కొల్లిపర వారి వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

114/563- 14వ డివిజనులోని రామలింగేశ్వరనగర్‌లోని వెంకట మల్లిఖార్జునరావు వీధికి ఆ వీధిలోని ప్రజల అభ్యర్దన మేరకు సిమ్మల వెంకట మల్లిఖార్జునరావు వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ ఖాదర్, 27వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

115/564- భవానీపురం 28వ డివిజన్ 'శివాలయం సెంటర్' నందు ట్రాఫిక్‌నకు ఏ మాత్రం అంతరాయం లేకుండా దివంగత ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటుకు స్థానిక పెద్దలు కమిటీగా ఏర్పడి ముందుకు వచ్చినారు. దానిని అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కోగంటి విమల కుమారి, 43వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

116/565- పిన్నమనేని హాస్పిటల్ రహదారి కొద్ది వర్షానికే మునిగిపోయి వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందికి గురి అవుతున్నారు. ఈ ప్రాంతములో పాఠశాలలు, కాలేజీలు ఎక్కువగా ఉన్నందున మరియు బందరు రోడ్డుకు ప్రత్యామ్నాయ రోడ్డు అవుచున్నందున ట్రాఫిక్ విపరీతముగా పెరిగిపోయినది. ఈ రహదారి వరద తాకిడికి గురి అవ్వకుండా డ్రైనేజీ వ్యవస్థను ఇంకా మెరుగుపరచి ఈ సమస్యను యుద్ధ ప్రాతిపదిక మీద పరిష్కరించుటకు సీనియర్ ఇంజనీరు అధికారుల కమిటీ వేసి సమస్యను పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగించవలసినదిగా కోరుచున్నాము.

117/566- రాబోయే కాల మందు విజయవాడ నగరము వేగముగా అభివృద్ధి చెందుటకు అవకాశములు ఎక్కువగా ఉన్నందున పటమట కేంద్రముగా తుమ్మలపల్లి కళాక్షేత్రము లాంటి ఆడిటోరియంలాగా ఈ ప్రాంతములో అభివృద్ధి పరచుటకు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాము.

118/567- పకీరుగూడేం పేద ప్రజల కేంద్రబిందుగా ఉన్నందున ఒక 500 మంది ప్రజలకు సరిపడగల ఒక కమ్యూనిటీ హాలును ఏర్పాటు చేసి పేద ప్రజలు శుభకార్యములను జరుపుకొనుటకు ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను తొలగించవలసినదిగా కోరుచున్నాము.

119/568- 13వ డివిజన్ రహదారులకు సైడు డ్రైనుల వ్యవస్థను మెరుగుపరచి రోడ్డు వర్షానికి దెబ్బ తినకుండా చూడవలసినదిగా కోరుచున్నాము.

120/569- మునిసిపల్ కాలనీలో రహదార్లు Under Ground డ్రైనేజీ కోసము త్రవ్వి 3 సంవత్సరములు అయినది రహదార్లు లేక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే రహదార్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ డి.వి. రమణబాబు, 31వ వార్డు మెంర్ గారి ప్రతిపాదన:-

121/570- 31వ డివిజన్‌లో UGD పనులు ప్రారంభించి 2 సంవత్సరములు ఆయినది. కానీ ఇంకనూ చిట్టినగర్ మార్కెట్టు వీధి, గూడెలరాములు వీధి, దుర్గాసి రాములు వీధి, బంకరామకృష్ణ వీధి, కె.ఎల్.రావు నగర్, శాలివాహన సంఘం వీధులు, కె.యల్.రావు నగర్ 2వ లైన్, 9వ లైన్‌లలో రోడ్డులను త్రవ్వి యు.జి.డి. పైపు లైన్లు వేయకుండా వదిలివేసి ఉన్నందున స్థానికులు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై గత ఏడాది నుండి పలుసార్లు లిఖిత పూర్వకముగా ఉన్నతాధికారులకు కూడా తెలియపర్చినప్పటికీ ఫలితము శూన్యము.

కావున తక్షణమే స్పందించి, పై తెల్పిన వీధులలో యు.జి.డి. పైపు లైన్ల పనులు పూర్తి చేయు నిమిత్తం తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదన.

శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, 18వ వార్డు మెంబర్ గారు మరియు డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-

122/571- రాణిగారితోట మల్లెల తిరుపతమ్మ మార్కెట్టు వద్ద ఐస్ ఫ్యాక్టరీ వద్ద కీ.శే. దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహమును ఏర్పాటు చేయుటకు అనుమతిని ఇవ్వవలసినదిగా కోరుచున్నాను. స్థానిక 15, 16, 22వ డివిజన్‌ల ప్రజలు వినతి పత్రాలు కూడా ఇచ్చినందున రోడ్డుకు రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సైడ్ డ్రైన్ ప్రక్కన 3' x 3' దిమ్మ కట్టుకొని Y.S.R. విగ్రహము పెట్టుటకు అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ సంపర రామ్మోహన రావు, కో-ఆప్టెడ్ మెంబర్ గారి ప్రతిపాదనలు:-

123/572- ఇటీవల కాలములో మల్లిఖార్జున పేటలో గల అనేక స్థిర నివాసములు షుమారు 150 ఇండ్లను శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం వారు గవర్నమెంటు వారి విలువ మేరకు స్వంతదారుల నుండి కొనుగోలుచేసి రిజిష్టరు చేయించుకున్నారు. మధ్యలో వున్న అనేక నగరపాలక సంస్థకు చెందిన వీధులను కూడా ఎలాంటి రుసుము చెల్లించకుండా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అటువంటి వీధుల వైశాల్యం లెక్కించి దేవస్థానం వారి నుండి కార్పోరేషన్‌కు రావలసిన మొత్తం వసూలు చేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

124/573- ఇటీవలి కాలములో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం వారు దేవాలయ అభివృద్ధి పేరున అనేక నిర్మాణములు చేపట్టినారు. దానికిగాను ఆ శాఖ వారు మన నగరపాలక సంస్థ నుండి ఎటువంటి అనుమతులు పొందియుండలేదని తెలియవచ్చినది.

దాని వలన కార్పోరేషన్‌కు కట్టవలసిన ఫీజులు కట్టుట లేదు. దాని వలన కార్పోరేషన్‌కు ఆర్థికంగా నష్టము వాటిల్లుతుంది. అదియేకాక వారి ఇష్టము వచ్చినట్లు నిర్మాణము చేయుట వలన టౌన్ ప్లానింగ్ వారి పర్యవేక్షణ లేకపోవుట వలన ప్రజల ప్రాణములకు నష్టము వాటిల్లు ప్రమాదకరమైన నిర్మాణములు చేయుచున్నారు. ఉదాహరణకు అశోక స్థూపం వద్ద రిటైనింగ్ వాల్ మొదలగునవి. కావున ఇప్పటికైనా అటువంటి నిర్మాణములకు అనుమతి తీసుకొనేలా కావలసిన చర్యలు నగరపాలక సంస్థ తీసుకొనవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ జి. కోటేశ్వరరావు, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

125/574- 29వ డివిజన్ అంబేద్కర్ రోడ్డు సితారా థియేటర్ సెంటర్ నుండి కబేళా సెంటర్ వరకును, కబేళా సెంటర్ నుండి కబేళా మీదుగా ఊర్మిళా నగర్ బ్రహ్మం గారి గుడి కల్వర్టు వరకును, మరియు సదరు కల్వర్టు నుండి ఊర్మిళా నగర్ ప్రధాన రోడ్డు నుండి జోజినగర్ చర్చి వరకు వున్న రోడ్డులో డివైడర్ ఏర్పాటుచేసి అందు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

126/575- 29వ డివిజన్‌లోని ఐరన్ యార్డులో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మీసాల రాజేశ్వరరావు, 48వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

127/576- దివంగత నేత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము పెట్టుటకు అనుమతి యివ్వవలసినదిగా కోరుచున్నాను. పెజ్జోనిపేట, డేవిడ్ వీధి, నాడర్ వీధి సెంటర్ రోడ్డు ప్రక్కన డోర్ నెం.17-15-27, సాయి జనరల్ స్టోర్ బిల్డింగ్ ప్రక్కన పర్మిషన్ యివ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ డి.వి. రమణబాబు, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

128/577- 31వ డివిజన్ కె.యల్. రావు నగర్ 6వ లైన్ 40 అడుగుల రోడ్డు, ఫ్రైజరు పేట, బైపాస్ రోడ్డు డౌన్ మరియు చిట్టినగర్ ప్రాంతములో గల కరెంటు స్థంభాలకు వున్న ట్యూబ్ లైట్లు వెలుతురు సరిపోనందున, వాటి స్థానములో యస్.వి. ల్యాంపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన.

కె.యల్. రావు నగర్ 6వ లైన్‌లో కరెంటు స్తంభాల నెంబర్లు: 58/106, 58/107, 58/108, 58/110, 58/111. 58/112

ఫ్రైజరు పేట బైపాస్ రోడ్డు డౌన్‌లో కరెంటు స్థంభాల నెంబర్లు: 55/94, 55/95, 55/96, 55/97, 58/98; చిట్టినగర్ ప్రాంతములోని కరెంటు స్థంభాల నెంబర్లు: 56/20, 58/3, 58/154 మరియు డోర్ నెం.5-7/2-3 ఇంటి వద్ద, D.No.5-6/2-25 ఇంటి వద్ద D.No.5-6/4-11 ఇంటి వద్ద, నెంబర్లు లేని స్తంభాలు పురుషోత్తం వీధి, అయ్యప్ప వీధి, బైపాస్ రోడ్డులోని నెంబర్లులేని స్తంభాలు మొత్తం 20 S.V. Lamps ఏర్పాటు చేయుటకుగాను ప్రతిపాదన.

129/578- 31వ డివిజన్ టేనర్ పేట కొండ ప్రాంతమునందు గండమాల అచ్చమ్మ వీధి, పెండెం రాములు వీధి, యలమర్తి బిక్షాలు వీధి, ఐజాక్ వీధి, జీవరత్నం వీధి, కాశీపతి వీధి, పుట్ట సందు, జొన్నలగడ్డ మస్తాన్ వీధులలో నివసిస్తున్న వారి రిటైనింగ్ గోడలు ఇటీవల కురిసిన వర్షాలకు పడిపోయి సదరు వీధులలోని ప్రజలు ప్రమాదకర పరిస్థితులను కల్గి వున్నారు.

కావున పై తెల్పిన వీధులలోని కొండ ప్రాంతవాసుల ఇళ్ళను పరిశీలించి, వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా రిటైనింగ్ వాల్స్ నిర్మించు నిమిత్తం యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదన.

శ్రీ తాజ్‌నోత్ దాసు, 30వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

130/579- 59వ డివిజన్‌లో 30వ డివిజన్ యస్.టి. డివిజన్‌గా కేటాయించినారు. 30వ డివిజన్‌లో S.T., S.C., Minorities పేదవారు నివసిస్తున్నారు. 30వ డివిజన్ కొండ ప్రాంతం, స్లమ్ ఏరియా వుంది. కానీ గడచిన అయిదు సంవత్సరములలో ఏమీ అభివృద్ధి పనులు జరుగలేదు. కొండ ప్రాంతములలో అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఒక్క రిటైనింగ్ వాల్ కూడా కట్టలేదు. కావున ఇప్పటికైనా స్పందించి కొండ ప్రాంతాల ప్రజల భద్రతకు రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని ప్రతిపాదన.

131/580- 59వ డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజి కనెక్షన్ గురించి 2 సం.ములు క్రిందట త్రవ్విన గోతులు ఇప్పటిదాకా ఆ పని పూర్తి చేయలేదు. ముసలివారు ప్రజలు చాలా మంది పిల్లలు ఆ గోతుల్లోపడి చాలా బాధపడుతున్నారు. అధికారుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్ళినప్పటికీ ఇంత వరకు పని పూర్తి చేయకుండా అదిగో చేస్తాం, ఇదిగో చేస్తాం అని చెప్తూ వచ్చారు గాని ఇంత వరకు చేయలేదు. అల్లీనగర్, మార్కుపేట, లంబాడీ పేట, కె.ఎల్.రావు నగర్, విధ్యాధర నగర్, మిల్క్ ప్రాజెక్టు ఎదురుగా వున్న ప్రాంతాలలో త్రవ్విన గోతులు అలాగే వున్నాయి. ఆ ప్రాంతాలలోని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనుక తక్షణమే చర్య తీసుకొనవలసినదిగా ప్రతిపాదన.

శ్రీ సిరిపురపు ఫిలిఫ్స్ గ్రిటన్, 18వ వార్డు మెంబర్ గారు మరియు డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:-

132/581- 18వ డివిజన్‌లోని నెహ్రూనగర్ కొత్త పాకలుగా పిలువబడుతున్న ఈ ప్రాంతమునకు కొత్తపాకలు ప్రాంతమునకు డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రాం కాలనీగా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

క్రొత్త పాకలైన ఈ ఏరియా ప్రాంత ప్రజలు "బాబూ జగజ్జీవన్‌రాం" కాలనీగా పేరు పెట్టమని అనేక వినతి పత్రములు ఇచ్చియున్నారు. కనుక పేదల బస్తీ ఆయిన (Slum area) ఈ ప్రాంతమునకు స్థానిక ప్రజల కోరిక మేరకు "భారత మాజీ ఉప ప్రధాని" ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భారత ప్రజా రత్న "డాక్టర్ బాబూ జగజ్జీవన్ రాం కాలనీ" గా నామకరణం చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

133/582- విజయవాడ నగరంలో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణానికై వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

134/583- విజయవాడ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన మెటీరియల్స్‌ను వెంటనే సప్లయి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కోరాడ రామ్మోహనరావు, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

135/584- విజయవాడ నగరపాలక సంస్థ 24వ డివిజన్ నందు నిర్వహించబడుచున్న జిమ్ బిల్డింగ్ మరియు నూతనంగా నిర్మాణం చేయబడుచున్న కళ్యాణమండపం భవనమునకు విజయవాడ నగరపాలక సంస్థ మాజీ మేయరుగా పనిచేసి, నగర అభివృద్ధిలో ప్రధాన కృషి నిర్వహించిన శ్రీ అయితా రాములు గారి పేరు నిర్ణయిస్తూ, 24వ డివిజన్ జిమ్ బిల్డింగ్ మరియు కళ్యాణ మండపం భవనమునకు "శ్రీ అయితా రాములు నగరపాలక సంస్థ కళ్యాణమండపం" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

136/585- 23వ డివిజన్ పరిధిలో డోర్.నెం.41-27-39/1 నుండి 41-27-52ఎ మరియు 41-2-44/1 నుండి 41-2-45/1 వరకు గల వీధికి బత్తుల పాండు రంగారావు వీధిగా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ కునుకు రాజశేఖర్, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

137/586- 42వ డివిజన్ నందు గల కూర్మయ్య వంతెన మరియూ క్రొత్త వంతెన మధ్య గల ఖాళీ ప్రదేశములో దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహమును స్థానిక ప్రజల సొంత ఖర్చులతో నిర్మించుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

138/587- నగరంలో రాజీవ్ ఆవాస యోజన పధకం ద్వారా కొండ ప్రాంతములో వున్న తాటియాకు, రేకుల షెడ్, పెంకుటిల్లు నివాసాలను పక్కా గృహాలుగా(స్లాబు) నిర్మించుటకు అందుకు అగు వ్యయం లబ్ధిదారులకు సబ్సిడీ ద్వారా మంజూరు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

139/588- రాజీవ్ ఆవాస యోజన పధకం ద్వారా 37వ డివిజన్ నందు వున్న మట్టి అడ్డ రోడ్డులను R.C.C. రిటైనింగ్ వాల్స్‌గా నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

140/589- గొల్లపాలెంగట్టు కొండ ప్రాంతమునకు స్వాతంత్ర్య సమరయోధులు నిస్వార్ధ ప్రజా సేవకుడు పుచ్చలపల్లి సుందరయ్య కొండ ప్రాంతము (హిల్ ఏరియా) పేరు నామకరణం చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

141/590- 37వ డివిజన్ నందు వున్న రీడింగ్ రూమునకు కార్మిక నాయకులు అమరజీవి కామ్రేడ్ పి.దివాకర్ గారి పేరును ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

142/591- 37వ డివిజన్ నందు క్వారీగా పిలువబడుతున్న 6-13/5-18 నుండి 6-13/5-49నకు స్థానిక ప్రజల సమస్యల పరిష్కారమున్నకై పనిచేసిన స్థానిక నాయకులు స్వర్గీయ కరీదు అప్పారావు గారి పేరును ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

143/592- 37వ డివిజన్ వాటర్ ట్యాంక్ వీధినకు స్వాతంత్ర్య సమరయోధుడు యువకిషోరం సర్దార్ భగత్ సింగ్ పేరును ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

<u>శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానారెడ్డి, 56వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

144/593- 56వ డివిజన్ - వాంబేకాలనీ పునరావాస కాలనీలో వివిధ ప్రాంతముల నుండి తరలించబడిన లబ్ధిదారులు 3,370 కుటుంబాలకు పునరావాసం కల్పించినారు. నేటికి 7 సంవత్సరములు పూర్తి కావచ్చుచున్నది. కావున లబ్ధిదారులందరకు రిజిష్టరు (ప్లాట్లు) చేయగలందులకు ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

145/594- 37వ డివిజనులో వున్న మలేరియా పరీక్షా కేంద్రంనకు స్థానిక పెద్దలు స్వర్గీయ యలమంచిలి సింహాచలం పేరును ఏర్పాటు చేయగలరని కోరుతూ ప్రతిపాదించటమైనది.

146/595- 37వ డివిజన్ నందు పెండింగ్ వర్కును వెంటనే పూర్తి చెయ్యాలి అని కోరుతూ ప్రతిపాదించటమైనది.

1) గొల్లపాలెంగట్టు తూర్పు భాగం మురికి కాలువ డ్రైన్ సి.సి.డ్రైన్‌గా మార్పు చేయుట.
2) మరుపిళ్ళ చిట్టి ఇంగ్లీష్ మీడియం స్కూల్ బిల్డింగ్ నిర్మాణం వెంటనే చేపట్టాలి.
3) కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలి.
4) వ్యాయామశాల నిర్మించాలి.
5) అంగన్‌వాడీ కేంద్రం నిర్మించాలి.

శ్రీమతి తాడి శకుంతల, 7వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

147/596- JNNURMలో వున్న Urban Poor Concept, "RAY" లో వున్న Urban Poor Facilities రెండూ కూడా మురికివాడల ప్రజలకు ఎంతో ఉపయోగం గనుక "రాజీవ్ ఆవాస యోజన" పథకానికి 2005-2010లో పనిచేసిన, ఈ ప్రాజెక్ట్ తేవడానికి కృషి చేసిన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, M.L.A.లు, M.P.లు, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో ఒక కమిటీ వేయవలసిందిగా, కౌన్సిల్ కాలం తీరిపోయినా అందరి సమన్వయంతో ఈ పథకం అమలు జరగాలనీ ప్రతిపాదించుచున్నాను.

148/597- స్థానిక 18వ డివిజనులో గత 30 సంవత్సరముల నుండి వున్న బుడబుక్కల వారికి, నేను ఎంతో ప్రయాసపడి రోడ్డుమీద వున్నవారి దీనస్థితిని కమీషనర్లకు represent చేస్తే కేటాయించిన యిళ్ళను యింతవరకూ యివ్వలేదు. Urban poorకి కేటాయించే ఏర్పాటు వుండగా వారికి మానవతారీత్యా కేటాయింపు జరపాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

149/598- నగరపాలక సంస్థలో పనిచేసిన వర్క్ ఇనస్పెక్టర్ డి.అప్పారావు, కో.నెం.3767 అను అతను టైరియాడ్ మరియు మైస్టేరియా అను జబ్బుతో కోమాలోకి వెళ్ళుట వలన విధులకు హాజరు కాలేకపోవుట వలన జి.ఓ.ఎం.ఎస్.నెం.128 అనుసరించి సర్వీసు నుండి తొలగించినారు.

ఇతనికి 4గురు పిల్లలు కూడా కలరు. ఆరోగ్యం బాగుపడుటకు అప్పులు కూడా చేసియున్నాడు.

కావున మానవతా దృక్పథంతో మరలా సర్వీసులోకి తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది. (డి.4-2-2010న జరిగిన కౌన్సిల్ నందు తీర్మానం నెం.250లో ఒక టీచర్ గార్ని సర్వీసు నుండి తీసివేయగా మానవతాదృక్పథంతో ఆమోదించియున్నాం).

శ్రీ పత్తి నాగేశ్వరరావు, 28వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

150/599- 28వ డివిజన్ క్రాంబే రోడ్డు శివాలయం సెంటర్లో డివైడర్ మీద స్వర్గీయ N.T.రామారావు గారి విగ్రహ ప్రతిష్టకు అనుమతి కోరుచూ ప్రతిపాదించుచున్నాను. క్రాంబే రోడ్డు మాస్టర్ ప్లాక్ ప్రకారం 100 అడుగుల రోడ్డు. విగ్రహ ప్రతిష్టకు N.T.రామారావు అభిమాన సంఘం వారు భరించగలరు.

151/600- భగత్‌సింగ్ రోడ్డు రైట్ క్రాస్ రోడ్డుకి డోర్ నెం.76-6-01 నుండి 76-6-83 వరకు గల రోడ్డుకి "అన్నా బత్తిన వారి వీధి"గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ డివిజన్ కార్పోరేటర్ గారి ప్రతిపాదనలు:-

152/601-పేద ప్రజలు ఎక్కువగా నివశించు N.S.C బోస్ నగర్, కండ్రికలో పేద ప్రజలకు వీలుగా రామాలయం ఎదురుగా వున్న కార్పోరేషన్ బిల్డింగ్ స్థానములో కొత్తగా బిల్డింగ్ నిర్మించి రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

153/602- ప్రజాశక్తినగర్, రాధానగర్, బర్మాకాలనీలో నివశించుచున్న ప్రజలకు జిమ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

154/603- అనేక ఏరియాలలో వీధిలైట్లు నెలల తరబడి వేయకపోవటం, 103కు కంప్లయింట్ ఇచ్చినా పట్టించుకోకపోవటం వల్ల వీధులు చీకటి మయంగా మారి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. కనుక వీధిలైట్లు త్వరితగతిన వేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ సి.హెచ్ బాబూరావు, 5వ డివిజన్ కార్పొరేటర్ గారి ప్రతిపాదనలు:-

155/604- ప్రజారోగ్య పరిరక్షణ కొరకు క్షేత్ర స్థాయిలో పని చేయుటకు ప్రతి 5 వేల జనాభాకు ఒక కమ్యూనిటీ హెల్త్ వర్కర్‌ను నియమించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

156/605- నగరంలో దెబ్బతిన్న రోడ్లను తక్షణమే అభివృద్ధి చేయుటకు యుద్ధ ప్రాదిపదికపై చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

157/606- బుడమేరు కరకట్ట లోపల అజిత్‌సింగ్ నగర్ ఏరియాల్లో ఉన్న వివిధ కాలనీల ప్రజల అవసరాల నిమిత్తం నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ బుద్దా జగన్నాధం, 25వ డివిజన్ కార్పొరేటర్ గారి ప్రతిపాదన:

158/607- 25వ డివిజన్ మల్లిఖార్జునపేట బ్రాహ్మణ వీధి, జమ్మిదొడ్డి దగ్గర ట్రాన్స్ ఫార్మర్ ప్రక్కన 5 అడుగుల సిమెంట్ దిమ్మ కలదు. ఇది ఎటువంటి ట్రాఫిక్‌కు అంతరాయం లేదు. కావున ఆ దిమ్మపై 'క్రీ.శే. వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారి' ప్రతిమ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ యాదల శ్రీనివాసరావు, 44వ డివిజన్ కార్పొరేటర్ గారి ప్రతిపాదన:

159/608- 44వ డివిజన్‌లో ప్రభుత్వానికి సంబంధించిన ఎటువంటి హాస్పిటల్ లేనందు వలన మురికి వాడలైన భానూనగర్, గులాబితోట పరిసర ప్రాంతాలలోని మహిళలకు వైద్య సదుపాయం లేక అనేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా, గులాబీతోటలోని కాలువ ఒడ్డు ప్రాంతంలో మెటర్నిటీ హాస్పిటల్ (ప్రసూతి కేంద్రం) ను ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

160/609- 44వ డివిజన్‌లో నివాసముంటూ, మున్సిపల్ హైస్కూల్స్ నందు టీచరు మరియు హెడ్ మాస్టర్‌గా పనిచేసి రిటైర్ అయిన స్వర్గీయ మాస్టర్ పూనూరు సుబ్బరామ రెడ్డి గారి విగ్రహాన్ని, సుబ్బరామ రెడ్డి వీధిలో, సాయిబాబా గుడి గోడ ప్రక్కన ఏర్పాటు చేయుటకు అనుమతి ఇప్పించవలసినదిగా కోరుచున్నాను.

శ్రీమతి కోళ్ల సుధారాణి, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

161/610- 32వ డివిజనులోని అతి పెద్ద ఈద్గా నందు ప్రతి సంవత్సరము జరుగు రంజాన్, బక్రీద్ ప్రార్ధనలకు విజయవాడ నలుమూలల నుండి వేలాది మంది ముస్లిమ్ సోదరులు ప్రార్ధనలకు రావడము జరుగుచున్నది. వారి సౌకర్యము నిమిత్తము షామియానాలు, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయడము జరుగుతున్నది. ఆ ఖర్చు మన నగరపాలక సంస్థ చెల్లించడము జరుగుతున్నది. ఇక మీదట ప్రతి సంవత్సరము ప్రవేశపెట్టు నగరపాలక సంస్థ బడ్జెటు నందు ఈ ఖర్చు నిమిత్తము ప్రొవిజన్ పెట్టవలసినదిగా (నిధులు కేటాయించవలసినదిగా) ప్రతిపాదిస్తున్నాను.

శ్రీమతి చిలకా సలోమి, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

162/611- 35వ డివిజనులోని ప్రజల కోరిక మేరకు చిట్టినగర్ జంక్షనులో ఉన్న మట్టా లాజరస్ స్కూలు బస్సు స్టాపు ప్రక్కన మాజీ ఉప ప్రధాని శ్రీ స్వర్గీయ బాబూ జగజ్జీవనరామ్ విగ్రహం ఏర్పాటు చేయవలసినదిగా టైలర్‌పేట, ఫ్రైజర్‌పేటలలో ఉన్న దళితులు వినతి పత్రం ఇచ్చిన మేరకు అక్కడ విగ్రహం ఏర్పాటు చేయవలసినదిగా కౌన్సిలు నందు ప్రతిపాదన చేయుచున్నాను.

163/612- 35వ డివిజనులోని ప్రైజరుపేటలో వీధుల పేర్లు అన్నింటికీ సరిగా బోర్డులు లేవు. వీధి పేర్లు అన్నియు పాడై పోయినవి. కావున కార్పోరేషను రికార్డులు పరిశీలించి ఉన్నటువంటి వీధి పేర్లు అక్కడ ప్రతి వీధికి బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మాగంటి వెంకట నరసింహారావు, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

164/613- భవాని గార్డెన్సుకు వెళ్లే దారి (గ్రీన్ ల్యాండ్సు కళ్యాణ మండపము ప్రక్క దారి) సిమెంటు శ్లాబులతో వేసి ఉన్నారు. ఆ శ్లాబులు పగిలి ఎత్తు పల్లాలతో పిల్లలు, వృద్ధులు, సైకిలిస్టులకు ప్రమాదమునకు దారితీసే పరిస్థితులు ఉన్నవి. కావున వెంటనే శ్లాబుల స్థానములో డ్రైనేజి హోల్సు వరకు వదలి మిగిలిన దారి సిమెంటుతో కాంక్రీటు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కలపాల అంబేద్కర్, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

165/614- సింగ్‌నగర్, నందమూరి నగర్ క్రాస్ రోడ్డు, సాయిబాబా గుడి వద్ద గల కాంగ్రెసు పార్టీ స్థూపం వద్ద గల ఖాళీ స్థలము వద్ద కీ.శే. ముఖ్యమంత్రివర్యులు రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం నెలకొల్పుటకు అనుమతించవలసినదిగా మరియు సింగ్‌నగర్ పి అండ్ టి కాలనీ కరెంటు ఆఫీసు సెంటరు అంబేద్కర్ బొమ్మ ప్రక్కన ఉన్న ఖాళీ స్థలములో కీ.శే. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం నెలకొల్పుటకు అనుమతులు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

166/615- పొదుపు గ్రూపులలోని మహిళలకు అభయహస్తం పథకం ద్వారా మంజూరయిన పెన్షన్‌లు గత 3 నెలలుగా ఆగిపోవటం వలన మహిళలు ఆందోళన పడుతున్నారు. ప్రతి నెలా పెన్షన్ మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

167/616- ప్రజాశక్తి నగర్, రాధా నగర్, బర్మా కాలనీ ఏరియాలలో నివశించు కుటుంబాలలోని పిల్లలు చదువుకొనుటకు వీలుగా ఎలిమెంటరీ స్కూల్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

168/617- ప్రజాశక్తి నగర్, రాధా నగర్, బర్మా కాలనీ ఏరియాలలో ఫంక్షన్లు జరుపుకొనుటకు ఎలాంటి సౌకర్యము లేనందున ప్రజలు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. కనుక ఇచ్చట కార్పోరేషన్ స్థలములో కళ్యాణ మండపము నిర్మించి ప్రజల ఇబ్బందులను తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

169/618- ప్రజాశక్తి నగర్, రాధా నగర్, రాజీవ్ నగర్ కట్టలపై అనేక సంవత్సరములుగా నివసించుచూ అనేక ఇబ్బందులకు గురి అవుతున్న పేద ప్రజలకు JNNURM పథకం ద్వారా ఇళ్ళు నిర్మించి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబురావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

170/619- 55వ డివిజన్ శాంతినగర్ ఏరియాలో రీడింగ్ రూమ్ నిర్మాణానికి ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

171/620- 55వ డివిజన్‌లో బుడమేరు కట్టలోపల ఉన్న వివిధ కాలనీల ప్రజల అవసరాల నిమిత్తం ఆంధ్ర ప్రభ కాలనీ, కనక దుర్గా నగర్ ఏరియాలో అనువైన స్థలంలో కమ్యూనిటీ హాల్ మరియు రీడింగ్ రూమ్ నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

172/621- పాయకాపురం ఏరియాలోని శాంతినగర్, ప్రకాష్ నగర్, రాజీవ్ నగర్, LBS నగర్, పటేల్ నగర్, రాజీవ్ నగర్, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ నగర్, రాధా నగర్, ప్రజా శక్తి నగర్ ఏరియాలలో నగరపాలక సంస్థ కేటాయించిన ప్లాట్లకు రిజిస్ట్రేషన్ మిగిలిన వారికి చేయుటకు కాల పరిమితిని మరో 6 నెలలు పొడిగించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది.

173/622- నగరంలోని వివిధ ప్రాంతాలు చిన్నపాటి వర్షాలకు ముంపుకు గురవుతున్నందున డ్రైనేజి వ్యవస్థను మెరుగు చేయుటకు, ముంపు నివారణ తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

174/623- విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాలలోని పేదల నివాస పూరి పాకలు మురికివాడలు (స్లమ్) పేదల నివాస ప్రాంతాలలోని డైలీ నివాసపాకలు, గుడిసెలు తొలగించకుండా వారందరికి ఆ పూరిపాకల స్థానంలోనే పక్కా గృహాలు నిర్మాణం చేసి వారికే కేటాయించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

175/624- విజయవాడ నగరపాలక సంస్థను అప్పుల, ఋణాల ఊబిలోనికి దింపే చర్యలను నగరపాలక సంస్థ విడనాడాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

176/625- విజయవాడ నగరంలో ఇటీవల సంభవించిన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ విష జ్వరాల వలన మరణించిన నిరు పేద కుటుంబాలను ఆదుకోవడానికి అర్హులైన పేదవారందరికి J.N.N.U.R.M. పథకం ద్వారా నిర్మించే గృహాలను కేటాయించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

177/626- విజయవాడ నగరంలోని చిరు వ్యాపారస్తులకు, పేదలకి స్వర్ణ జయంతి షహారీ రోజ్ గార్ యోజనా పథకంను (SJSRY) మంజూరులో నిర్ధిష్ట మార్గదర్శక సూత్రాల ప్రకారం ఋణం మంజూరు చేయాలని, ఋణం మంజూరులో పారదర్శకత అమలు జరిగే విధంగా నిర్ధిష్ట చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

178/627- విజయవాడ నగరపాలక సంస్థ హెడ్ వాటర్ వర్క్స్ సమీపంలో ఉన్న పేదల పూరిపాకలను తొలగించి హోటల్ కాంప్లెక్ నిర్మాణం చేయాలనే ప్రతిపాదన ఉపసంహరించాలని పేదల పూరిపాకలున్న స్థానంలో వారికి పక్కా బిల్డింగ్స్ నిర్మాణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

179/628- విజయవాడ నగరంలోని అర్హులైన నిరుపేదల పెన్షన్లు వివిధ సాంకేతిక కారణాలతో నిలుపుదల చేయడంగాని, రద్దు చేయుటకు చేపట్టుచున్న ప్రతిపాదనలు వెంటనే ఉప సంహారించి పెన్షన్లు నగరంలోని అర్హులైన వారందరికి చెల్లించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి వీర్ల వరలక్ష్మి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

180/629- 57వ డివిజన్‌లో ఎ.పి.యస్.రెడ్డి రోడ్డు పోలీసు స్టేషను ప్రక్కన నిర్మించబోయే కళ్యాణ మండపమునకు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి పేరు కళ్యాణ మండపముగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మాగంటి వెంకట నరసింహరావు, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

181/630- 17వ డివిజన్‌లో పోలీసు క్వార్టర్సు మినహా అన్ని ప్రాంతములలో 95% భూగర్భ డ్రైనేజి పనులు పూర్తి అయినవి. ఈ సంవత్సరము వానలు సమృద్ధిగా పడినవి. ఈ వర్షాల మూలముగా రోడ్లు అన్ని సిమెంటు రోడ్లు వేయుటకు అనువుగా సెట్ అయినవి. వెంటనే 17వ డివిజన్‌లో భూగర్భ డ్రైనేజి పని పూర్తి అయిన రోడ్లను సిమెంటు రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

182/631- భవానీ గార్డెన్స్ గ్రీన్ ల్యాండ్స్ కళ్యాణ మండపము వెనుక డ్రైనేజి, పంపు కనెక్షన్లు SC, ST, Minority, B.C., లకు ఒక్కొక్క కనెక్షనుకు 25% (అక్షరాల ఇరువై అయిదు రూపాయలు) స్కీములో చాలా మంది కట్టినారు. వెంటనే ఆ పనులు ప్రారంభించి డ్రైనేజి, పంపు కనెక్షన్లు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

183/632- పున్నమ్మ తోట ఆశ్రమం వీధి చివరన వున్న ఓపెన్ డ్రైన్ పై భాగము సిమెంటు స్లాబులు వేయవలసిన పని చాలా కాలముగా పెండింగ్‌లో వున్నది. గతంలో కూడా కమిషనరు మరియు ఆఫీసర్ల దృష్టికి తీసుకువెళ్ళడమైనది. ఆ ఓపెన్ డ్రైన్‌లో చిన్న పిల్లలు, ముసలి వారు పడి హాస్పిటల్ పాలైనారు. కావున వెంటనే సిమెంటు స్లాబులు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి తాడి శకుంతల, 7వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

184/633- మొఘల్రాజపురం రావిచెట్టు సెంటర్‌లో ఏర్పాటు చేసిన STRN Mpl.Ele.School కి రిపేర్స్ చేయించి, సర్వ శిక్షణ అభియాన్ ద్వారా మరొక 4 రూములు ఏర్పాటు చేయగలందులకు ప్రతిపాదన.

185/634- నగరములో గతంలో ఏర్పాటు చేసిన ప్రాంతాల వారీ పేర్లలో మొగల్రాజపురంలో ముఖ్య ప్రాంతమైన "ప్రజాశక్తి నగర్" ప్రాంతాన్ని సూచిస్తూ బోర్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన.

186/635- నగరములో ఇంజనీరింగ్ వర్క్సు టెండర్ల ప్రక్రియ వరకూ ఆగిపోవటం, 7వ డివిజన్‌లో హెల్త్ సెంటర్ కూడా ఆగిపోవటం, JNNURM Works కు సంబంధించిన గ్రాంట్సు సెంట్రల్ గవర్నమెంట్ మరియు స్టేట్ గవర్నమెంట్ సకాలంలో పంపుటకు చర్యలు తీసుకొనవలసినదిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ పత్తి నాగేశ్వర రావు, 28వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

187/636- భవానీపురం 28వ డివిజన్‌లో డోర్ నెం.76-14-243B to 76-14-243/2B వరకు గల వీధికి "సుంకర అనసూయమ్మ" గారి వీధిగా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదన.

శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటి మేయర్ గారి ప్రతిపాదనలు:-

188/637- 18వ డివిజన్‌లోని ఈ క్రింది పేర్లు ఉదహరించిన వీధులకు ఏ పేరు లేనందున, మరియు సదరు వ్యక్తులు 18వ డివిజన్‌లోని ఆయా వీధులలో శాశ్వత నివాసితులు. కనుక స్థానిక ప్రజలు ఈ పేర్లును పెట్టమని వినతి పత్రమును ఇచ్చినందున, ఈ డోర్ నెంబరు గల వీధులలో వారి పేర్లను ఏకగ్రీవముగా ఆమోదించగలందులకు కౌన్సిల్ వారి ముందు ఉంచుతున్నాను.

1) 36-9-2 నుండి 36-9-4 వరకు గల ఈ అడ్డ రోడ్డుకు కీ॥శే॥ బందల శ్యాంసన్ గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా
2) 36-9-4 నుండి 36-9-4/5 వరకు గల ఈ అడ్డ రోడ్డుకు కీ॥శే॥ ఇందుపల్లి మార్క్ ప్రభుదాసు గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా
3) 36-9-8 నుండి 36-9-12 వరకు గల ఈ అడ్డ రోడ్డుకు కీ॥శే॥ పంతగాని రాఘవయ్య గారి వీధిగా నామకరణం చేయుటకు
4) 39-12-1 నుండి 39-12-15 వరకు గల ఈ Dead End Road కు కీ॥శే॥ శ్రీమతి కామిరెడ్డి అన్నపూర్ణా రోడ్డుగా నామకరణం చేయుటకు
5) 36-8-45 నుండి 39-10-7 వరకు గల ఈ రోడ్డుకు కీ॥శే॥ మట్టా శ్యామ్యేల్ గారి వీధిగా నామకరణం చేయుటకు
6) 36-7-14A నుండి 36-8-23 వరకు గల ఈ రోడ్డుకు "కీ॥శే॥ బ్రదర్ పైడి పాములు గాబ్రియేలు" గారి వీధిగా నామకరణం చేయుటకు
7) 37-3-3 నుండి 37-5-9 వరకు గల ఈ రోడ్డుకు గౌరవనీయులు చిన్నం రాజేశ్వర రావు" గారి వీధిగా నామకరణం చేయుటకు
8) 36-9-30 నుండి 36-9-26 వరకు గల ఈ రోడ్డుకు "కీ॥శే॥ శ్రీ బుద్దుల కాంతయ్య వీధిగా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

* * *

189/638- విజయవాడ స్వర్గపురి డెవలప్‌మెంట్ కమిటీ సెక్రటరీ గారు తేది: 13-9-2010 గల అర్జీలో 24వ డివిజన్ పరిధిలో నున్న స్వర్గపురిని అభివృద్ధిచేసి నగర ప్రజల సౌకర్యార్ధం వివిధ కోణాల్లో సౌకర్యాలు కల్పించడానికి, స్వర్గపురిని అభివృద్ధి చేసేందుకు నగరపాలక సంస్థను కోరగా అందుకు సమ్మతిని తెలియజేసిన తదుపరి పనులు ప్రారంభించినట్లు, అలాగే స్వర్గపురికి ప్రస్తుతం ఉన్న ఎ.2.95 సెంట్ల స్థలానికి ఉత్తర ఈశాన్య భాగంలో వున్న స్థలం కలిపితే భాగుంటుందని భావించుచున్నామనియు అలాగే ఈ స్థలంలో వున్న పాత మరుగుదొడ్ల స్థానే స్థానిక కార్పోరేటర్ విజ్ఞప్తి మేరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించదలచుకున్న కమ్యూనిటీ హాలు నిర్మాణం తూర్పు వైపు నున్న జిమ్ బిల్డింగ్ స్థలంలో చేపడితే బాగుంటుందనియు తెలుపుతూ వ్యాయామశాల భవనం శిధిలావస్థలో వున్నది కాబట్టి ఆ భవనాన్ని కూల్చివేసి సదరు స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టేందుకు అందుకవసరమైన వ్యయం రూ.12.00 లక్షలకు తోడు అదనపు నిర్మాణానికయ్యే వ్యయంలో 30% కంట్రిబ్యూషన్ కమిటీ చెల్లించేందుకు అంగీకరిస్తున్నామని తెలిపినారు. సదరు స్థలములో కమ్యూనిటీ హాలును క్రింద భాగములోను, వ్యాయామశాలను పైభాగములోను నిర్మాణము కమిటీయే చేపట్టేందుకు కూడా అంగీకరిస్తూ పైన పేర్కొన్న అంశాల అమలుకు అనుమతి మంజూరు కోరినారు.

ఇందు విషయమై గతములో C.R.No.219, తేది: 26-10-2007 నందు సదరు ఎన్.టి.ఎస్.నెం.301(P) & 313(P) నందు గల ఎ.2.95 లను విజయవాడ స్వర్గపురి డెవలప్‌మెంట్ కమిటీకి అభివృద్ధి చేయుటకు అనుమతించడమైనది. ప్రస్తుతము అభివృద్ధి పరచుటకు కమిటీ వారు అనుమతి కోరిన స్థలము నార్త్-ఈస్ట్ కార్నర్ నందు 495 చ.గ. ల విస్తీర్ణములో గలదు. అందు నిరుపయోగముగా ఉన్న టాయిలెట్స్ గలవు. అలాగే సదరు స్థలములో 12.50 లక్షల వ్యయముతో కమ్యూనిటీ హాలు నిర్మించు ప్రతిపాదన ఉన్నందున సదరు కమ్యూనిటీ హాలును జిమ్ బిల్డింగు స్థలములో రూ.35.00 లక్షల వ్యయముతో గ్రౌండు ఫ్లోరు కమ్యూనిటీ హాలు, మొదటి ఫ్లోరు నందు జిమ్ బిల్డింగు నిర్మించవచ్చునని యింజనీరింగు డిపార్టుమెంటు వారు తెలిపినారు.

కనుక, స్వర్గపురికి నార్త్-ఈస్ట్ కార్నర్‌లో ఉన్న 495 గజముల స్థలములో ఉన్న టాయిలెట్లను తొలగించి సదరు స్థలమును అభివృద్ధి చేయుటకు విజయవాడ స్వర్గపురి డెవలప్‌మెంట్ కమిటీ వారికి అప్పగించు విషయములోను అలాగే జిమ్ బిల్డింగు స్థలములో రూ.35.00 లక్షల వ్యయముతో గ్రౌండు ఫ్లోరు కమ్యూనిటీ హాలు, మొదటి ఫ్లోరు జిమ్ బిల్డింగు నిర్మించుటకు అలాగే సదరు నిర్మాణమునకు అగు వ్యయము రూ.35.00 లక్షలలో కమ్యూనిటీ హాలు నిర్మాణమునకు ప్రతిపాదించబడిన రూ.12.50 లక్షలు మినహాయించి మిగతా మొత్తములో 30% వ్యయము విజయవాడ స్వర్గపురి డెవలప్‌మెంట్ వారు భరించుచూ సదరు నిర్మాణము పనులను కమిటీ వారే చేపట్టు విషయములోను తగు నిర్ణయము చేయగలందులకు కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్‌సి.జి2-22128/04)

190/639- బాడవపేట ఎన్.టి.ఎస్.నెం.33, వార్డు నెం.11, బ్లాకు నెం.2 లో గల ఆక్రమణలను రెగ్యులరైజ్ చేయించవలసినదిగా కోరుచూ షెడ్యూల్డ్ క్యాస్ట్ హౌస్ పట్టా సీకర్స్ యూనియన్ వారు గౌ. హైకోర్టులో W.P.No.20288/2006 గల కేసు వేసినారు. గౌ. హైకోర్టు వారు తేది: 6-8-2008 గల వారి ఉత్తర్వుల ద్వారా 2వ ప్రతివాది అయిన కార్పోరేషన్ వారిని సదరు ఆక్రమణదారుల అభ్యర్ధనలను పరిగణనలోనికి తీసుకొని ప్రభుత్వము వారి యొక్క ఉత్తర్వుల ప్రకారము 8 వారములలోగా సదరు విషయములో చర్యలు తీసుకొనవలసినదిగా కోరినారు.

దరిమిలా కార్పోరేషన్ వారు హైకోర్టు వారి ఉత్తర్వుల దృష్ట్యా సదరు విషయమును వారి లేఖ నెం.ఆర్సి.జి2-37639/63, తేది: 21-11-2008 లో జిల్లా కలెక్టర్ వారిని జి.ఓ.ఎమ్.ఎస్.నెం.166 ఎమ్.ఏ., తేది: 16-2-2008 నందు గల ఉత్తర్వుల ప్రకారము సదరు ఆక్రమణలను రెగ్యులరైజ్ చేయవలసినదిగా కోరటమైనది. అందుకుగాను జిల్లా కలెక్టరు వారి లేఖ నెం.ఆర్సి.ఇ5-5210/08, తేది: 18-2-2010 నందు ది.11-2-2010 నాడు జరిగిన డిస్ట్రిక్టు లెవెల్ కమిటీ మీటింగులో బాడవపేట ఆక్రమణదారులు నివసించుచున్న భూమి కార్పోరేషన్ వారిదైనందున కార్పోరేషన్ వారి ఆమోదము (consent) అవసరమని తెలుపుతూ బాడవపేట ఆక్రమణదారులకు సంబంధించిన 15 అర్జీలను తిరస్కరించి త్రిప్పి పంపినారు.

దరిమిలా బాడవపేట ఆకమణదారులు 68 మంది వారి ఆక్రమణలను రెగ్యులరైజ్ చేయవలసినదిగా అర్జీలు సమర్పించియున్నారు. వారి అర్జీలను పరిశీలించి అందులో పూర్తి సమాచారము సమర్పించిన అర్హులైన 48 మందిని గుర్తించి వారికి బేసిక్ ల్యాండ్ వాల్యూను చెల్లించవలసినదిగా నోటీసులు జారీ చేయడమైనది. వారిలో 45 మంది ఆక్రమణదారులు బేసిక్ ల్యాండ్ వాల్యూను చెల్లించియున్నారు. మిగిలిన 23 మంది ఆక్రమణదారులకు వారి యొక్క స్థలమునకు సంబంధించిన దస్తావేజు కాపీలు, ఇంటిపన్ను రశీదుల కాపీలు, ధృవీకరణ పత్రములు మొదలుగునవి వెరిఫికేషన్ కొరకు సమర్పించవలసినదిగా కోరడమైనది.

కనుక, పైన పేర్కొనబడిన అర్జీదారులతోపాటు బాడవపేటలో నివసించుచున్న ఆక్రమణదారులందరి అర్జీలను పరిగణనలోనికి తీసుకొని అర్హత గల వారి ఆక్రమణలను గౌ. హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మరియు ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన ఉత్తర్వుల ప్రకారము రెగ్యులరైజ్ చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వచ్చిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్సి.జి2-37639/63)

191/640- శ్రీ మల్లాది విష్ణు, M.L.A., Vijayawada Central ది.13.9.10 గల తమ లేఖలో JNNURM మరియు రాజీవ్ గృహకల్ప క్రింద రాజరాజేశ్వరిపేట, వాంబేకాలనీ, సింగ్‌నగర్‌లలో నిర్మించిన అన్ని గృహ సముదాయాల బ్లాకులకు లేటు డా॥వై.ఎస్.రాజశేఖరరెడ్డి, Ex-C.M. గారి పేరు నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

కావున పై ప్రతిపాదన ప్రకారం JNNURM / రాజీవ్ గృహ కల్ప పథకాల క్రింద రాజరాజేశ్వరిపేట, వాంబేకాలనీ, సింగ్‌నగర్‌లలో నిర్మించిన గృహ సముదాయ అన్ని బ్లాకులకు విజయవాడ నగరపాలక సంస్థ డా॥వై.ఎస్.రాజశేఖార్‌రెడ్డి గృహ సముదాయములుగా పేరు నామకరణం చేయుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది.
(ఆర్.సి.జి7-149752/10)

192/641- శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు, M.L.A., Vijayawada West గారు పాత బస్తీలో నగర / ఉప్పర కులస్తుల కుటుంబముల వారు షుమారుగా 3000 మంది వున్నట్లు, వీరు ఆర్ధికంగా బాగా వెనుకబడివున్నట్లు, కులస్థుల సభా సమావేశాలను, వివాహాది శుభకార్యాలను మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుటకు సరైన వేదిక లేదని ఇందు నిమిత్తం ఉప్పరవాగు నందు కార్పోరేషన్‌కు చెందిన ఖాళీ స్థలములో కమ్యునిటీ హాలు నిర్మించుటకు కేటాయించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు నెం.393 ది.4.8.10లో ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, సదరు ఖాళీ స్థలము 870 చ.గలు ఎన్.టి.ఎస్. నెం.387/23 A1, C1, A2, వార్డ్ నెం.1, బ్లాక్ నెం.7 నందు వున్నది. సర్వే రికార్డుల ప్రకారం సదరు స్థలము కొండ పోరంబోకు. నగరపాలక సంస్థ వారు సదరు స్థలములో బలహీన వర్గాల వారికి JNNURM స్కీము క్రింద G+3 అంతస్తుల ఇళ్ళ నిర్మాణం కొరకు ఇప్పటికే ప్రతిపాదించడమైనదని తెలుపుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-145481/10)

193/642- భారత ప్రభుత్వము వారి ఆదేశములనుసరించి 13వ ఆర్థిక సంఘ నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్ నెం. 532, ది.14-05-2010 ద్వారా రాష్ట్రములోని అన్ని పురపాలక మరియు నగరపాలక సంస్థలకు రూ.1919.20 కోట్లు కేటాయించబడినవి. ప్రభుత్వము వారి ఆదేశములను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించి 13వ ఆర్థిక సంఘ నిధులతో 2010-2011 నుండి 2014-2015 సంవత్సరముల వరకు ( 5 సంవత్సరముల) రూ.388.00 కోట్లతో చేపట్టదగిన పనుల జాబితాతో కూడిన వివరములను 6 సెక్టారులలో ఈక్రింది విధముగా కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ , హైదరాబాద్ వారికి నివేదించటమైనది.

| వ. నెం | సెక్టారు | అంచనా విలువ 2010-11 రూ.కోట్లలో | అంచనా విలువ 2011-12 రూ.కోట్లలో | అంచనా విలువ 2012-13 రూ.కోట్లలో | అంచనా విలువ 2013-14 రూ.కోట్లలో | అంచనా విలువ 2014-15 రూ.కోట్లలో | మొత్తము రూ. కోట్లలో |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ప్రైవేటు, పబ్లిక్ భాగస్వామ్య పద్ధతిపై సమగ్ర ఘన వ్యర్థ ముల నిర్వహణకు (I.S.W.M. under PPP) | 6.25 | 4.25 | 0.00 | 0 | 0 | 10.50 |
| 2 | నగర శానిటేషన్ ప్లాన్ కు అనుగుణముగా కావలసిన నగర మురుగు నీటి కాలువల ఏర్పాటు | 20.00 | 35.00 | 16.20 | 5.00 | 0 | 76.20 |
| 3 | సర్వీస్ లెవల్ బెంచ్ మార్కింగ్ కొరకు | 2.30 | 5.00 | 3.30 | 2.40 | 0 | 13.00 |
| 4 | సరస్సులు మరియు చెరువుల పరిరక్షణ కొరకు | 32.00 | 89.00 | 79.00 | 31.00 | 0 | 231.00 |
| 5 | అర్బన్ ఫారెస్ట్రీ మరియు పార్కుల అభివృద్ధి, పార్కుల పరిరక్షణ, ఖాళీస్థలాలపరిరక్షణకు కావలసిన సదుపాయములు | 6.00 | 15.00 | 8.50 | 5.50 | 2.50 | 37.50 |
| 6 | మునిసిపల్ స్కూల్ బిల్డింగ్స్ యొక్క అభివృద్ధి పనులు, అవసరమగు సదుపాయములు | 5.80 | 8.00 | 3.00 | 3.00 | 0 | 19.80 |
| **మొత్తము** | | **72.35** | **156.25** | **110.00** | **46.90** | **2.50** | **388.00** |

కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ వారు విజయవాడ నగరపాలక సంస్థకు 2010-2011 సంవత్సరమునకు తాత్కాలికముగా రూ.791.36 లక్షలు యిచ్చుటకు అవకాశమున్నదని తెలియపరచుచూ, 2010-2011 సంవత్సరమునకు ఏన్యువల్ డెవలెప్‌మెంట్ ప్లాన్ ను స్టేక్ హోల్డర్స్ యొక్క సూచనలను పరిగణన లోనికి తీసుకొని కౌన్సిల్ వారి ఆమోదముతో కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ , హైదరాబాద్ వారికి ఆమోదము కొరకు పంపవలసినదిగా తెలియజేసినారు. కావున ది.16-09-2010 న స్టేక్ హోల్డర్స్ మీటింగు జరిపి తదనుగుణంగా రూ.860.80 లక్షలకు 2010-2011 సంవత్సరమునకు ఈ క్రింది చూపిన విధముగా ఏన్యువల్ డెవలెప్‌మెంట్ ప్లాన్ ను తయారు చేయడమైనది.

## 2010-2011 సంవత్సరమునకు 13 వ ఆర్థిక సంఘము నిధులు క్రింద ఏన్యువల్ డెవలెప్‌మెంట్ ప్లాన్

### 1. మునిసిపల్ స్కూల్ బిల్డింగ్స్ యొక్క అభివృద్ధి పనులు మరియు అవసరమగు సదుపాయములు -

| వ.నెం | సర్కిల్ | పని వివరము | అంచనా విలువ రూపాయలు లక్షలలో |
|---|---|---|---|
| 1 | జనరల్ | మునిసిపల్ అప్పర్ ప్రైమరి మరియు హైస్కూల్స్ లో బల్లలు(డ్యుయల్ డెస్క్సు) ఏర్పాటు | 100.00 |
| | | **మొత్తము** | **100.00** |

### 2. ప్రైవేటు, పబ్లిక్ భాగస్వామ్య పద్ధతిపై సమగ్ర ఘన వ్యర్థ ముల నిర్వహణకు (I.S.W.M. under PPP) (వెహికల్స్, సామాగ్రి కాకుండా)

| వ. నెం | సర్కిల్ | పని వివరము | అంచనా విలువ రూపాయలు లక్షలలో |
|---|---|---|---|
| 1 | VII (MSW) | ప్లాస్టిక్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ -( సుమారు అంచనా **రూ.5.00 కోట్లు)** పి.పి.పి.మోడ్ ద్వారా నున్నలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌లో | 100.00 |

### 3. నగర శానిటేషన్ ప్లాన్‌కు అనుగుణముగా కావలసిన నగర మురుగు నీటి కాలువల ఏర్పాటు:

| వ. నెం | సర్కిల్ | పని వివరము | అంచనా విలువ రూపాయలు లక్షలలో |
|---|---|---|---|
| 1 | I | నిజాంగేటు దగ్గర బాక్స్ కల్వర్టును ట్రెంచ్‌లెస్ టెక్నాలజి ద్వారా నిర్మాణము | 175.80 |
| 2 | I | రాజరాజేశ్వరి పేట జీరో లైన్ దగ్గర బాక్స్ కల్వర్టును ట్రెంచ్‌లెస్ టెక్నాలజి ద్వారా నిర్మాణము | 55.00 |
| 3 | III | బీసెంటు రోడ్డు, మ్యూజియమ్ రోడ్డు, గోపాల్ రెడ్డి రోడ్డులలో డ్రైన్ నిర్మాణము | 70.00 |
| 4 | III | పుల్లేరు డ్రైన్‌ను లయోలా కాలేజి నుండి రైవస్ కెనాల్ వరకు నిర్మాణము | 60.00 |
| | | **మొత్తము** | **360.80** |

### 4. సరస్సులు మరియు చెరువుల పరిరక్షణ కొరకు

| వ. నెం | సర్కిల్ | పని వివరము | అంచనా విలువ రూపాయలు లక్షలలో |
|---|---|---|---|
| 1 | II | అలంకార్ థియేటర్ దగ్గర రైవస్ కెనాల్ బండ్ ఆధునీకరణ మరియు పార్క్ నిర్మాణము | 100.00 |

**5. అర్బన్ ఫారెస్ట్రీ మరియు పార్కుల అభివృద్ధి, పార్కుల పరిరక్షణ, ఖాళీస్థలాల పరిరక్షణకు కావలసిన సదుపాయములు**

| వ. నెం | సర్కిల్ | పని వివరము | అంచనా విలువ రూపాయలు లక్షలలో |
|---|---|---|---|
| 1 | III | అంబేద్కర్ పార్కులో ఆధునీకరణ పనులు | 50.00 |
| 2 | III | రాజీవ్ పార్కులో ఆధునీకరణ పనులు | 100.00 |
| 3 | I,II & III | విజయవాడ నగరంలో అర్బన్ ఫారెస్ట్రీ పనులు | 50.00 |
| | | **మొత్తము** | **200.00** |

ABSTRACT

| వ. నెం | సర్కిల్ | పని వివరము | అంచనా విలువ రూపాయలు లక్షలలో |
|---|---|---|---|
| 1 | I,II & III | మునిసిపల్ స్కూల్ బిల్డింగ్స్ యొక్క అభివృద్ధి పనులు, అవసరమగు సదుపాయములు | 100.00 |
| 2 | VII | ప్రైవేటు, పబ్లిక్ భాగస్వామ్య పద్ధతిపై సమగ్ర ఘన వ్యర్థ ముల నిర్వహణకు (I.S.W.M. under PPP) (వెహికల్స్, సామాగ్రి కాకుండా) | 100.00 |
| 3 | I | నగర శానిటేషన్ ప్లాన్‌కు అనుగుణముగా కావలసిన నగర మురుగు నీటి కాలువలు: | 360.80 |
| 4 | II | సరస్సులు మరియు చెరువుల పరిరక్షణ కొరకు | 100.00 |
| 5 | I,II & III | అర్బన్ ఫారెస్ట్రీ మరియు పార్కుల అభివృద్ధి, పార్కుల పరిరక్షణ, ఖాళీస్థలాలపరిరక్షణకు కావలసిన సదుపాయములు | 200.00 |
| | | **మొత్తము** | **860.80** |

సదరు మొదటి సంవత్సరము 2010-2011 నకు తయారు చేసిన ఏన్యువల్ డెవలెప్‌మెంట్ ప్లాన్ ను కౌన్సిల్ వారి ఆమోద కొరకు మరియు ప్రభుత్వము వారికి పంపుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.వి1-144464/2010)

194/643- శ్రీ దోనేపూడి శంకర్, 49వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో భగత్‌సింగ్ కాంశ్య విగ్రహాన్ని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేయవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు నెం.91 ది.29.5.10 గల తీర్మానంలో ప్రతిపాదన ఆమోదిస్తూ త్వరితగతిన స్థల నిర్ణయమును ఆఫీసు వారు నిర్ణయించవలసినదిగా తీర్మానించియున్నారు.

అయితే శ్రీ దోనేపూడి శంకర్ గారు ది.30.7.10 గల తన ప్రతిపాదనలో తిరిగి సదరు విగ్రహాన్ని కృష్ణా నది పరివాహక ప్రాంతమైన ట్యాంక్ బండ్ వద్ద ఆవిష్కరించవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, రాజీవ్ గాంధీ పార్క్ ఎదురుగా కృష్ణానది ఒడ్డున శ్రీ కృష్ణ దేవరాయలు విగ్రహం ప్రక్కన ఖాళీ స్థలము గలదు. సదరు స్థలము ఇరిగేషన్ శాఖ వారికి చెందినది. సదరు స్థలములో విగ్రహం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదం పొందవలసివున్నదని తెలుపుచూ, సదరు విగ్రహం పైన తెలిపిన స్థలములో ఏర్పాటుపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి7-116024/10)

195/644- దరఖాస్తుదారు శ్రీ వడ్డాది కృష్ణ, ఆర్గనైజర్, చిట్టినగర్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ యూనియన్ గౌ.మేయరు గారికి సమర్పించిన తమ దరఖాస్తులో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, కార్మిక నాయుకుడు, మాజీ శాసన సభ్యులు సర్దార్ మరుపిళ్ళ చిట్టి గారు విజయవాడ నగరాభివృద్ధికి చేసిన సేవలకు గుర్తింపుగా చిట్టినగర్ ఏర్పడినట్లు తెలుపుచూ వారి నిస్వార్ధ సేవలకు గుర్తింపుగా వారి కాంశ్య విగ్రహాన్ని చిట్టినగర్‌లో డివైడర్ వద్ద ఏర్పాటు చేయుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా కోరివున్నారు.

కావున పై ప్రతిపాదన ప్రకారం చిట్టినగర్ సెంటర్‌లో డివైడర్ వద్ద సర్దార్ మరుపిళ్ళ చిట్టిగారి కాంశ్య విగ్రహాన్ని జిల్లా కలెక్టరు గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదమునకు లోబడి అనుమతించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి7-149923/10).

శ్రీమతి పి.లక్ష్మీతులసి, 45వ వార్డు మెంబరు;
స్థాయీ సంఘ సభ్యులైన శ్రీమతి డి. వెంకట మహాలక్ష్మి, 41వ వార్డు;
శ్రీ కలపాల అంబేద్కర్, 3వ వార్డు; శ్రీ ఖాదర్, 27వ వార్డు మరియు శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:-

196/645- వై.ఎస్. జగన్ అభిమాన సంఘం వారి అర్జీ మేరకు ఈ క్రింది విధముగా ప్రతిపాదించుచున్నాము:

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి పూర్తి విగ్రహము గద్దె వెంకట్రామయ్య పార్కు గేటు ప్రక్కన దిమ్మ కట్టుటకు, విగ్రహ ప్రతిష్ట చేయుటకు వారి యొక్క స్వంత ఖర్చుతో ఏర్పాటు చేసుకొనుగలమని తెలిపినారు మరియు సదరు విగ్రహ ప్రతిష్ట ట్రాఫిక్‌నకు ఏ విధమైన అంతరాయం కలుగదని తెలిపినారు.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.17-09-2010 శుక్రవారము ఉదయము గం.10.30 ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు, మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీమతి అన్నే ప్రసన్న
7. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్
8. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
9. శ్రీమతి తాడి శకుంతల
10. శ్రీమతి నల్లూరు ఉషారాణి
11. శ్రీమతి కోనేరు రమాదేవి
12. శ్రీ వొట్లూరి శివ సాయి ప్రసాద్
13. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
14. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
15. శ్రీమతి కోగంటి విమల కుమారి
16. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
17. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
18. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
19. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
20. శ్రీమతి కాజ సరోజ
21. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
22. శ్రీ అడపా శేషగిరి
23. శ్రీ దోనేపూడి కాశీనాథ్
24. శ్రీ కోరాడ రామ్మోహన రావు
25. శ్రీ బుద్దా జగన్నాధం
26. శ్రీ యలకల చలపతి రావు
27. శ్రీ ఖాధర్
28. శ్రీ పత్తి నాగేశ్వర రావు
29. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
30. శ్రీ తాజ్‌నోత్ దాసు
31. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
32. శ్రీ షేక్ కరీముల్లా
33. శ్రీమతి సుఖమంచి శైలజ
34. శ్రీమతి చిలకా సలోమి
35. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
36. శ్రీ బోయి సత్యబాబు
37. శ్రీ మహదేవు అప్పాజీ రావు
38. శ్రీ నూకల నాగేశ్వర రావు
39. శ్రీమతి మల్లిక బేగం
40. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
41. శ్రీ కునుకు రాజశేఖర్
42. శ్రీమతి వీరమాచినేని లలిత
43. శ్రీ యాదల శ్రీనివాస రావు
44. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
45. శ్రీ సామంతపూడి నరసరాజు
46. శ్రీ మీసాల రాజేశ్వర రావు
47. శ్రీ దోనేపూడి శంకర రావు
48. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
49. శ్రీ ఎరుబోతు రమణా రావు
50. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
51. శ్రీ గోగుల రమణా రావు
52. శ్రీ చిగురుపాటి బాబూరావు
53. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
54. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
55. శ్రీమతి మురిపాల సత్యవతి
56. శ్రీమతి కొప్పరపు శ్రీదేవి

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీ సంపర రామ్మోహన రావు
2. శ్రీమతి చలపాటి లలితాదేవి
3. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ. మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

***

1/450 -- ది.04-08-2010న బుధవారంనాటి సమావేశము నందలి 37/365 అంశమునకు సంబంధించి వరుస నెం.12, 20 పరిశీలించిన పిదప సదరు వీధులకు స్థానిక కార్పోరేటర్ గారు సూచించిన పేర్లను ఖరారు చేస్తూ బోర్డులు ఏర్పాటు చేయుటకు సవరించుచూ ఆమోదించుచూ తీర్మానించుచూ ధృవపర్చడమైనది.

2/451 -- ప్రశ్నలు - జవాబులు

3/452 రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ పూల మార్కెట్ వద్ద వున్న మరుగుదొడ్లు ఉపయోగకరంగా ఉండుట వలన వాటిని తొలగించవలసిన అవసరంలేదని భావించుచూ సదరు స్వస్తిక్ శానిటేషన్ వెల్ఫేర్ సొసైటి వారికి వేరొక ప్రాంతములో కేటాయించుటకు తీర్మానించడమైనది.

4/453 విజయవాడ బేస్‌మ్యాప్ ప్రకారం సదరు రోడ్డును ఆచార్య రంగా రోడ్డుగా నామకరణం చేస్తూ తక్షణమే బోర్డు ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది.

5/454, 53/502, 64/513 89/538 & 176/625

1. రెండు అంబులెన్సులు, 50,000 దోమతెరలు కొనుగోలుచేసి ఉచితముగా పేదవారికి పంపిణీ చేయుటకు నిర్ణయిస్తూ అందుకు అగు వ్యయమును రూ.1.65 కోట్లు మంజూరుచేస్తూ తీర్మానించడమైనది.
2. విజయవాడ నగరములో నెలకొన్న పరిస్థితులను దృష్టిలోపెట్టుకొని వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.
3. ఖాళీలున్న హెల్త్ అసిస్టెంట్స్, శానిటరీ ఇన్‌స్పెక్టర్స్, బయాలజిస్ట్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ మరియు లాబ్ టెక్నీషియన్స్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య యంత్రాంగము నుండి పనిచేయవలసిన క్షేత్రస్థాయి సిబ్బందిని నియమించుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరచూ తీర్మానించడమైనది.
4. నగరములో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు జ్వరములతో మరణించిన వారి కుటుంబాలకు అర్హత కల్గిన వారిని గుర్తించి JNNURM స్కీములో నిర్మాణం జరుగుచున్న ఇళ్లను కేటాయించుటకు నిర్ణయిస్తూ తక్షణమే చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.
5. నగరంలో దోమల వ్యాప్తికి కారణమగుచున్న ప్రభుత్వ మరియు ప్రైవేటు ఖాళీ స్థలాలను గుర్తించి ఆ ప్రాంతములను మెరక చేయుటకు తక్షణ చర్యలు చేపట్టవలసినదిగా స్థలాలకు సంబంధించిన యాజమానులపై కఠిన చర్యలు చేపట్టుటకు నిర్ణయిస్తూ దోమల నిర్మూలనకు అవసరమైన అన్ని రకాల మందులను వెంటనే కొనుగోలు చేయుటకు మరియు తాత్కాలిక సిబ్బందిని నియమించుటకు కమీషనర్ గారికి అధికారమిస్తూ తీర్మానించడమైనది.
6. జ్వర పీడుతులు ఎక్కువగా ఉన్న ప్రాంతములలో ప్రతి 1000 కుటుంబాలకు ఒక రక్త పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయుటకు, వ్యాధి గుర్తించిన వెంటనే మెరుగైన వైద్యము చేయించుటకు, ఉచితముగా మందులు పంపిణీ చేయవలసినదిగా నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.
7. శానిటరీ సిబ్బందికి అవసరమైన యూనిఫారమ్‌లు, ఇతర పరికరములను, చెత్తను తొలగించుటకు కావలసిన అదనపు వాహనములను వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

6/455 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

7/456 చిట్టినగర్ మట్టా లాజరస్ స్కూలు దగ్గర వున్న యూరినల్స్ స్థానములో మోడరన్ టాయిలెట్స్ నిర్మాణమునకు ది.31-10-2009న నెం.176 గల కౌన్సిల్ తీర్మానము ప్రకారము టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ సంస్థ వారిచేత మాత్రమే మోడరన్ టాయిలెట్స్ నిర్మాణం చేయించవలసినదిగా తీర్మానించడమైనది.

8/457 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

9/458 ఆఫీసు సూచన ఆమోదించుచూ మోడరన్ టాయిలెట్స్ నిర్మాణము నిమిత్తము స్థానిక కార్పోరేటర్ గారి సూచనలను పరిగణనలోనికి తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

10/459, 25/474, 36/485, 37/486 & 108/557

నగరములో పలు అభివృద్ధి కార్యక్రమములు జరుగుచున్నందున నగరం అంతా భూగర్బ మురుగు నీటిపారుదల మరియు రక్షిత మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయు నిమిత్తం రహదారులన్నీ చిధ్రమై ప్రజలు అసౌకర్యానికి గురి అగుచున్నారు.

సదరు అభివృద్ధి పనులు పూర్తగుటకు మరో రెండు సంవత్సరాల కాలం పట్టే అవకాశం ఉన్నది. కావున ప్రస్థుత పరిస్థితిలో చెత్త సేకరణపై యూజర్ చార్జీలు వసూలు చేయటం సాధ్యం కాదని భావించుచూ జి.ఓ. ఆర్.టి. నెం.973 తేది.21-8-2010 ఉపసంహరించుటకు పున: పరిశీలన చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.18-09-2010 శనివారము ఉదయం గం.10.30 ని.లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షులవారైన గౌరవ మేయరు గారు ప్రకటించినారు.

***

వాయిదా అనంతరము ది.18-09-2010 శనివారము ఉదయం గం.10.30 ని.లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరైన సభ్యులు

**సభ్యుల హాజరు**

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు, మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రీటన్, డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీమతి అన్నే ప్రసన్న
7. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్
8. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
9. శ్రీమతి తాడి శకుంతల
10. శ్రీమతి నల్లూరు ఉషారాణి
11. శ్రీమతి కోనేరు రమాదేవి
12. శ్రీ వొట్లూరి శివ సాయి ప్రసాద్
13. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
14. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
15. శ్రీమతి కోగంటి విమల కుమారి
16. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
17. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
18. శ్రీ మాగంటి వెంకట నరసింహరావు
19. శ్రీమతి కాజ సరోజ
20. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
21. శ్రీ దోనేపూడి కాశీనాధ్
22. శ్రీ కోరాడ రామ్మోహన రావు
23. శ్రీ బుద్దా జగన్నాధం
24. శ్రీ యలకల చలపతి రావు
25. శ్రీ ఖాధర్
26. శ్రీ పత్తి నాగేశ్వర రావు
27. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
28. శ్రీ తాజ్‌నోత్ దాసు
29. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
30. శ్రీమతి కోళ్ళ సుధారాణి
31. శ్రీ షేక్ కరీముల్లా
32. శ్రీమతి చిలకా సలోమి
33. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
34. శ్రీ బోయి సత్యబాబు
35. శ్రీ మహదేవు అప్పాజీ రావు
36. శ్రీ నూకల నాగేశ్వర రావు
37. శ్రీమతి మల్లిక బేగం
38. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
39. శ్రీ కునుకు రాజశేఖర్
40. శ్రీమతి వీరమాచినేని లలిత
41. శ్రీ యాదల శ్రీనివాస రావు
42. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
43. శ్రీ సామంతపూడి నరసరాజు
44. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
45. శ్రీ మీసాల రాజేశ్వర రావు
46. శ్రీ దోనేపూడి శంకర రావు
47. శ్రీ ఆకుల కిరణ్ కుమార్
48. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
49. శ్రీ ఎరుబోతు రమణా రావు
50. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
51. శ్రీ గోగుల రమణా రావు
52. శ్రీ చిగురుపాటి బాబూరావు
53. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
54. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
55. శ్రీమతి మురిపాల సత్యవతి
56. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u>:-

1. శ్రీ లగడపాటి రాజగోపాల్, పార్లమెంటు సభ్యులు.

<u>కో-ఆప్టెడ్ సభ్యులు</u>:-

1. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ. మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

***

| | |
|---|---|
| 11/460 | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 12/461 & 56/505 | నెం.22/263 తేది.03-12-1998 నాటి కౌన్సిల్ తీర్మానం ప్రకారం నిర్ణయించిన పేరును సదరు కమ్యూనిటీ హాలుకు పెట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 13/462 | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 14/463 | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 15/464 | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 16/465 | ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 17/466 నుండి 24/473 వరకు & 26/475 నుండి 30/479 వరకు | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 31/480 | బావాజీపేట 2, 3 రోడ్డులలో గల మొదటి అడ్డ రోడ్డునకు శ్రీమతి కొల్లిమర్ల రామతులసమ్మ అని పేరు పెట్టుటకు ఆమోదించడమైనది. |
| 32/481 నుండి 35/484 వరకు & 38/487 నుండి 40/489 వరకు | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 41/490 | కళ్యాణ మండపం నిర్మాణమునకు సంబంధించిన అంచనాలు తయారుచేసి స్థాయీ సంఘ సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 42/491 | ఫన్‌టైమ్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి సంబంధించిన బైలాస్‌తో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 43/492 | వాటర్ టాక్స్, అండర్ గ్రౌండ్ డ్రైయినేజీల నెలవారీ టాక్సు వసూలుకు సంబంధించిన జరుగుచున్న అవకతవకలను అరికట్టి కార్పోరేషన్‌కు ఆదాయం వచ్చే విధముగా కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 44/493 | వాయిదా వేయడమైనది. |
| 45/494 | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 46/495 నుండి 48/497 వరకు | కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 49/498 నుండి 52/501 వరకు & 54/503 & 55/504 57/506 to 63/512 and 65/514 నుండి 69/518 వరకు | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 70/519 | సదరు అంశమునకు సంబంధించి ఆఫీసు రిమార్కులను పరిగణనలోనికి తీసుకొని కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 71/520 నుండి 79/528 వరకు | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 80/529 | ప్రతిపాదన ఆమోదిస్తూ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్ గారి వీధిగా నామకరణము చేయుటకు తీర్మానించడమైనది . |

| | |
|---|---|
| 81/530 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 174/623 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 82/531 | JNNURM ప్రాజెక్టు అమలుకు కార్పోరేషన్ భరించవలసిన 30% నిధులు సమకూర్చుకొనుటకు హడ్కో ద్వారా రు.100 కోట్లు ఋణమునకు సంబంధించి వెంటనే అనుమతి మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు కార్పోరేషన్ బ్యాంక్ విజయవాడ వారి నుండి ఒక్కొక్క బ్యాంక్ నుండి రూ.50 కోట్లు, మొత్తము మరో రు.100 కోట్లు ఋణము తీసుకొనుటకు నిర్ణయిస్తూ చెల్లించవలసిన వడ్డీ శాతం తగ్గించుటకు సదరు బ్యాంక్‌లతో సంప్రదింపులు జరుపుటకు హడ్కో వడ్డీ 8.75% నకు గాని అంతకన్నా తక్కువకుగాని సదరు బ్యాంక్‌ల నుండి ఋణము తీసుకొనుటకు ఆమోదిస్తూ అందుకు సంబంధించిన చర్యలు చేపట్టుటకు కమీషనర్ గారికి అధికారం ఇస్తూ తీర్మానించడమైనది.<br>I.L. & F.S.(PMDO) వారి నుండి 257.241 కోట్లు ఋణమును తీసుకోవలెనన్న సూచనను నిరాకరిస్తూ సదరు సంస్థ నుండి ఏ విధమైన ఋణమును తీసుకోరాదని, ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపరాదని నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.<br>పై అంశము నందు C.P.I., C.P.I.(M) & TDP సభ్యులు తమ నిరసనను తెలియజేసినారు. |
| 83/532 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 84/533 | మంజూరు చేయడమైనది. |
| 85/534 | వీధి వ్యాపారుల జాతీయ విధానమును విజయవాడ నగరములో అమలు పరచుటకు నిర్ణయిస్తూ, ఆంధ్రప్రదేశ్ స్ట్రీట్ వెండర్స్ బిల్లు 2010 నందు ఈ క్రింది సూచనలను పరిగణనలోనికి తీసుకొనవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.<br>1. టౌన్ వెండర్స్ కమిటిలో కౌన్సిల్ నందు ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని రాజకీయ పక్షాల నుండి ఒక్కొక్కరి చొప్పున గౌరవ సభ్యులను నియమించాలి.<br>2. వార్డు వెండర్స్ కమిటి ఛైర్మన్‌గా ఆ వార్డుకు ప్రాతినిధ్యం వహిస్తున్న గౌరవ వార్డు మెంబర్ ఉండాలి.<br>3. ప్రస్తుతం వీధి వ్యాపారాలు నగరములో వ్యాపారం నిర్వహించుకొనుచున్న ప్రాంతాలను గుర్తించి సదరు ప్రాంతాలను తొలగించకుండా అందుకు అనుగుణముగా హాకర్స్ జోన్‌లు ఏర్పాటు చేయాలి.<br>ప్రతి యొక్క వీధి వ్యాపారి రిజిస్టర్ అయ్యే విధముగా వారి సంక్షేమానికి, వ్యాపారాభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. |
| 86/535 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 87/536 | మానవతా ధృక్పధంతో మొదటి తప్పుగా భావించుచూ నిలుపుదలచేసిన అయిదు ఇంక్రిమెంట్లకుగాను నాలుగు ఇంక్రిమెంట్లు తిరిగి మంజూరు చేయుచూ, పనిష్‌మెంట్‌గా ఒక ఇంక్రిమెంట్ నిలుపుదల చేయుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది. |
| 88/537 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 90/539 నుండి 104/553 వరకు | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 105/554 | తక్షణమే కమీషనరు గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 106/555 & 107/556 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

109/558 నుండి
143/592 వరకు
ప్రతిపాదన ఆమోదించడమైనది.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.20-09-2010 సోమవారము మధ్యాహ్నం గం.3.30 ని.లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షులవారైన గౌరవ మేయరు గారు ప్రకటించినారు.

***

వాయిదా అనంతరము ది.20-09-2010 సోమవారము మధ్యాహ్నం గం.3.30 ని.లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరైన సభ్యులు

<u>సభ్యుల హాజరు</u>

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు, మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు.
3. శ్రీ ముసునూరి సుబ్బారావు
4. శ్రీ కలపాల అంబేద్కర్
5. శ్రీమతి అన్నే ప్రసన్న
6. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్
7. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
8. శ్రీమతి తాడి శకుంతల
9. శ్రీమతి నల్లూరు ఉషారాణి
10. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
11. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
12. శ్రీమతి కోగంటి విమల కుమారి
13. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
14. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
15. శ్రీమతి కాజ సరోజ
16. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
17. శ్రీ దోనేపూడి కాశీనాథ్
18. శ్రీ కోరాడ రామ్మోహన రావు
19. శ్రీ బుద్దా జగన్నాధం
20. శ్రీ ఖాధర్
21. శ్రీ పత్తి నాగేశ్వర రావు
22. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
23. శ్రీ తాజ్‌నోత్ దాసు
24. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
25. శ్రీమతి కోళ్ళ సుధారాణి
26. శ్రీ షేక్ కరీముల్లా
27. శ్రీమతి చిలకా సలోమి
28. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
29. శ్రీ బోయి సత్యబాబు
30. శ్రీ మహదేవు అప్పాజీ రావు
31. శ్రీ నూకల నాగేశ్వర రావు
32. శ్రీమతి మల్లిక బేగం
33. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
34. శ్రీ కునుకు రాజశేఖర్
35. శ్రీమతి వీరమాచినేని లలిత
36. శ్రీ యాదల శ్రీనివాస రావు
37. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
38. శ్రీ సామంతపూడి నరసరాజు
39. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
40. శ్రీ మీసాల రాజేశ్వర రావు
41. శ్రీ దోనేపూడి శంకర రావు
42. శ్రీ ఎరుబోతు రమణా రావు
43. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
44. శ్రీ గోగుల రమణా రావు
45. శ్రీ చిగురుపాటి బాబూరావు
46. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
47. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
48. శ్రీమతి మురిపాల సత్యవతి
49. శ్రీమతి కొప్పరపు శ్రీదేవి

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u>:-

1. శ్రీ మల్లాది విష్ణు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు.

సభకు గౌ. మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

***

144/593 నుండి
146/595 వరకు
ప్రతిపాదన ఆమోదించడమైనది.

147/596
రాష్ట్ర ప్రభుత్వాన్ని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరచూ తీర్మానించడమైనది.

పై అంశము నందు C.P.I., C.P.I.(M) & TDP సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

| | |
|---|---|
| 148/597 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 149/598 | మానవతా ధృక్పధంతో మొదటి తప్పుగా భావించుచూ ఇతనిని సర్వీసులోకి తీసుకోవలసినదిగాను మరియు తదుపరి చర్యల నిమిత్తము ప్రభుత్వం వారి ఉత్తర్వులు కోరుచూ తీర్మానించడమైనది. |
| 150/599 | స్థానిక కార్పోరేటర్ గారు సూచించిన P.R.K. Building Centre నందు విగ్రహ ప్రతిష్ఠకు ఆమోదము తెల్పుతూ తీర్మానించడమైనది. |
| 151/600 నుండి 173/622 వరకు | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 175/624 | తిరస్కరించడమైనది. |
| 177/626 నుండి 188/637 వరకు | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 189/638 నుండి 191/640 వరకు | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 192/641 | ఆఫీసు సూచన ఆమోదిస్తూ, 25వ డివిజన్ నందు ఉప్పరవాగు కొండ ప్రాంతము - కొత్త మెట్లు పైభాగమున గల నిరుపయోగముగా వున్న మరుగుదొడ్ల స్థలం సుమారు 150 చ.గ.ల స్థలమును ఉప్పర (సగర) కులస్థులకు వారి స్వంత ఖర్చులతో కమ్యూనిటీ హాలు, కళ్యాణ మండపము నిర్మించుకొనుటకు కేటాయిస్తూ తీర్మానించడమైనది. |
| 193/642 నుండి 195/644 వరకు | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 196/645 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

సభాధ్యక్షుల వారైన గౌ. మేయరు గారు సాయంత్రం గం.6.30 ని.లకు
సభ ముగిసినట్లు ప్రకటించినారు.

సం./- డి.ఐజక్ బాబు,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- యం.వి.రత్నబిందు,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.